www.quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 173 | బుధవారం, మార్చి 13 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## కాంగ్రెస్ పాలనలో
# కరెంట్ ఏదీ

- పంటలు ఎండిపోతున్నా పట్టింపు ఏదీ
- మేడిగడ్డపై కాంగ్రెస్ చిల్లర రాజకీయాలు
- వందరోజుల్లోనే కాంగ్రెస్ బండారం బయటపడింది
- కేసీఆర్ పాలనలో ఈ కష్టాలు లేవని తేలిపోయింది
- గులాబీ జెండానే తెలంగాణకు అండ
- బిఆర్ఎస్ గెలిస్తేనే తెలంగాణకు భవిష్యత్
- కరీంనగర్ కదనభేరి సభలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్





**కరీంనగర్,మార్చి12క్విక్ టుడే :** రెప్పపాటు కరెంట్ పోకుండా కరెంట్ ఇచ్చిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వం ఘనతేనని మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. రైతులను ఆదుకోవాలని రైతుబంధు ఇచ్చామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలని, గులాబీ జెండా మాత్రమే తెలంగాణకు అండగా ఉంటుందన్నారు. కరీంనగర్ కదనభేరిలో బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఘాటు విమర్శలు చేశారు. గులాబీ జెండా ఎగిరితేనే కాంగ్రెస్‌పై యుద్ధం చేయగలుగుతామని అన్నారు. లేకుంటే వారి గ్యారెంటీలను పట్టించుకోరని అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి ఆరు గ్యారంటీలు, కరెంటు మాయమైంది.. నీళ్ళెందుకు మాయమైతున్నయ్ అంటే.. ఆయన నేను పండవొట్టి తొక్కుత.. పేగులు మెడల వేసుకుంట.. పెండ మోకానికి రాసుకుంట.. చీరుత.. సంపుత.. మానవ బాంబునైత.. మట్టిబాంబునైత అని మాట్లాడుతున్నడు. ఇంత అసహనమా..? అంటూ బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు మండిపడ్డారు. తెలంగాణ ఆశలు అడియాసలై దిక్కుతోచని స్థితిలో, భయంకరమైన కరువు కాటలతో కరెంటు కోతలతో.. ఆత్మహత్యలకు, వలసలకు ఆలవాలమైన తెలంగాణను ఎట్లా అభివృద్ధి చేశామో మీకందరికి తెలుసని అన్నారు. తెలంగాణ.. దశ దిశ లేకుండా అన్నమో రామచంద్ర అని అలమటించాం. ఆ రోజు ఎవరికీ విశ్వాసం లేదు. తెలంగాణ అనే మాటనే అసెంబ్లీలో మాట్లాడవద్దనే ఆంక్షలు' ఉండేవని గుర్తు చేశారు. ఆ రోజు నాకున్న పదవులన్నీ విసిరివాళ్ల మోఖానపడేసి తెలంగాణ కచ్చితంగా నిలబడాలి.. కలబడాలి.. సొంత రాష్ట్రం కావాలి.. సొంత రాష్ట్రమైతే తప్ప దిక్కులేదని.. ఒక్కడిగా.. సైన్యంగా.. పిడికెడు మందితో జై తెలంగాణ అని బయలుదేరినం. హైదరాబాద్‌లో చర్చోపచర్చలు. ప్రజల్లోకి వెళ్లాలి.. ప్రజాగర్జన కావాలి. బ్రహ్మాండమైన చైతన్యవంతులైన ప్రజలున్న జిల్లా కరీంనగర్ జిల్లా. ఇది పోరాటాల గడ్డ. ఇక్కడి నుంచే ప్రారంభించాలని

మిగతా 3లో...

## రైలు పట్టాలపై జీవితం
# ప్రారంభించా

- అందుకే వారి కష్టాలు బాగా నాకు తెలుసు
- పలు కార్యక్రమాలను ప్రారంభించిన మోడీ





**అహ్మదాబాద్, మార్చి12 క్విక్ టుడే :** రైలు పట్టాలపై తన జీవితాన్ని ప్రారంభించానంటూ ప్రధాని నరేంద్ర మోదీ గతాన్ని గుర్తు చేసుకొన్నారు. అందుకే అక్కడ ఉండే కష్టాల గురించిబాగా తెలుసన్నారు. అహ్మదాబాద్‌లో ఏర్పా టుచేసిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా రూ. 85 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు మంగళవారం మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిం చారు. దేశం కోసమే తప్ప.. రానున్న ఎన్నికల్లో అధికారం చేజిక్కించుకు నేందుకు మా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. ఓట్ల కోసమే భాజపా

మిగతా 3లో...

## కోటిమంది మహిళలను
# కోటీశ్వరులను చేస్తాం

- ఆడబిడ్డల ఆశీర్వాదం వల్లే కాంగ్రెస్‌కు అధికారం
- మహాలక్ష్మి స్వశక్తి మహిళ' పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్

**హైదరాబాద్,మార్చి12క్విక్ టుడే :** తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆడబిడ్డల ఆశీర్వాదం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన సభలో 'మహాలక్ష్మి స్వశక్తి మహిళ' పథకాన్ని సీఎం ప్రారంభించారు. మాట తప్పకుండా.. మడమ తిప్పకుండా సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే ఏపీలో పార్టీకి తీవ్ర నష్టమని తెలిసినా మనకు రాష్ట్రం ఇచ్చారు. కానీ, కేసీఆర్ పదేళ్లపాటు మహిళలు, ఆడబిడ్డలను





పట్టించుకోలేదు. అందుకే మహిళల ఉసురు తగిలి ఆయన పదవి పోయింది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తే.. కేసీఆర్ కుటుంబానికి కడుపుమంటగా ఉంది. ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం వద్దంటూ ఆటో డ్రైవర్లతో ధర్నా చేయించారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే రాజీవ్ ఆరోగ్యశ్రీని కేసీఆర్ నిర్వీర్యం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ పథకాన్ని రూ.10లక్షలకు పెంచాం. కేసీఆర్, మోదీ కలిసి రూ.400 ఉన్న గ్యాస్ సిలెండర్‌ను రూ.1200 చేశారు. మహిళలకు భారం కావొద్దని

మిగతా 3లో...



## యాదాద్రిలో ఎలాంటి
# అవమానం లేదు

- కావాలనే కొందరు రాజకీయం చేస్తున్నారు
- డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క స్పష్టీకరణ

**హైదరాబాద్,మార్చి12క్విక్ టుడే :** యాదాద్రి ఆలయంలో తాను కావాలనే చిన్నపీట మీద కూర్చున్నానని, దాన్ని సామాజిక మాధ్యమాల్లో అర్థంపర్థం లేకుండా ట్రోల్ చేస్తున్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాజకీయ లబ్దిపొందం ఎలా అన్నది వారి లక్ష్యం అన్నారు. ఇందులో తనకెలాంటి అవమానం జరగేలదన్నారు. బంజారాహిల్స్‌లో నిర్వహించిన సింగరేణి అతిథిగృహ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదాద్రి ఘటనపై వివరణ ఇచ్చారు.

'మా ప్రభుత్వం వచ్చాక మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో భాగ ంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయ వంతం కావాలని కోరుకుంటూ యాదగిరిగుట్టలో శ్రీలక్ష్మి నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశాం. దీనిలో భాగంగా కావాలనే చిన్నపీట మీద కూర్చున్నా.

## పదేళ్ల మోడీ విజయాలు
# ఇంటింటికీ చేరాలి

- తెలంగాణలో 12 ఎంపీ సీట్లు గెలుపు లక్ష్యం కావాలి
- మూడోసారి మోడీ ప్రధాని కావాలన్నదే ప్రజల ఆకాంక్ష
- బూత్‌లెవల్ కార్యకర్తల భేటీలో అమిత్ షా పిలుపు



**హైదరాబాద్,మార్చి12 క్విక్ టుడే :** ప్రధాని మోదీ గత పదేళ్లలో సాధించిన విజయాల ను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్టీ సోషల్ మీడియా వాలం టీర్లకు పిలుపు ఇచ్చారు. వాస్తవాలు వివరించేందుకు సోషల్ మీడియా వాలంటీర్లు కూడా బాధ్యతగా తీసుకోవాలని అమిత్ షా నిర్దేశించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ బీజేపీదే అధికారమని అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 12 కంటే ఎక్కువ సీట్లు దక్కించుకుంటామని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి నరేంద్ర మోదీని ప్రధాన మంత్రిగా చూడాలని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. హైదరాబాద్‌లో బీజేపీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌ల సమావేశంలో అమిత్ షా మాట్లాడారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన భాజపా బూత్ స్థాయి

మిగతా 3లో...

## సార్వత్రిక ఎన్నికలపై
# ఈసీ కసరత్తు

- ఢిల్లీలో అధికారులతో కీలక సమావేశం
- దేశవ్యాప్తంగా ఎన్నికల అబ్జర్వర్లకు సూచనలు




**న్యూఢిల్లీ,మార్చి12క్విక్ టుడే :** సార్వత్రిక ఎన్నికలపై కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. త్వరలోనే ఎలక్షన్ నోటిఫికేషన్ రిలీజ్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో చీఫ్ ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ కీలక సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఎన్నికల విధుల్లో పని చేసే అబ్జర్వర్లకు సూచనలు చేశారు. పోలింగ్ స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరిగేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో 2,100 మంది ఎన్నికల పరిశీలకులు పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ అధికారులు

మిగతా 3లో...



## దేశవ్యాప్తంగా మరో
# 10 వందే భారత్ రైళ్లు

- జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ
- వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్

**న్యూఢిల్లీ/హైదరాబాద్,మార్చి12క్విక్ టుడే :** ఒకేసారి దేశవ్యాప్తంగా 10 వందే భారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వర్చువల్ విధానంలో ప్రధాని మోదీజెండా ఊపి ప్రారంభించారు. వీటితో మొత్తం ఈ రైళ్ల సంఖ్య 51కి చేరుకుంది. ప్రధాని మోదీ ప్రారంభించిన రైళ్లలో సికింద్రా బాద్-విశాఖపట్నం, అహ్మదాబాద్-ముంబై సెంట్రల్, మైసూరు-డాక్టర్ ఎంజీఆర్ సెంట్రల్ (చెన్నై), పాట్నా-లక్నో, న్యూ జల్పైగురి-పాట్నా, పూరీ-విశాఖపట్నం, లక్నో-డెహ్రాడూన్,

మిగతా 3లో...

# శ్రీనివాసనగర్ కాలనీ సమస్యలు పట్టించుకోండి

## 20వ డివిజన్ కార్పొరేటర్ నిర్లక్ష్యంపై బోడుప్పల్ కమిషనర్‌కు ఫిర్యాదు

**బోడుప్పల్, క్విక్ టుడే :**
మేడ్చల్ మల్కాజిగిరిగి జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 20వ, డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని సీపీఐ మండల పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ సమక్షంలో కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. మేయర్ ఇల్లు ఆనుకొని 30 ఫీట్ల రోడ్డులో గత 3 సంవత్సరాల క్రితం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం రోడ్డు మధ్యలో నుంచి తవ్వకాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కానీ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ రోడ్డు మరమ్మతులు చేయకపోవడం దారుణమన్నారు. మేయర్ లేదా స్థానిక 20 వ, డివిజన్ కార్పొరేటర్లు ఇప్పటివరకు సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యారని కమిషనర్ కు తెలిపారు. 20వ డివిజన్ కార్పొరేటర్‌కు పదవులపై ఉన్న ఆర్భాటం ప్రజా సమస్యలపై లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికీ నలుగురు కమిషనర్లకు వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోలేదని గుర్తు చేశారు. దీనిని బట్టి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో అభివృద్ధి పనులుగాని, ప్రజా సమస్యల పరిష్కారం గాని ఎంత వేగవంతంగా కొనసాగుతున్నాయనేది స్పష్టమవుతుందని తెలిపారు.





# నిరుపేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం అందజేసిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** ఆర్థిక స్తోమత లేని నిరుపేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం అందజేసి పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన పేద కుటుంబానికి చెందిన డి.వెంకటేష్ పద్మ దంపతుల కుమార్తె 20 సంవత్సరాల మనీష చదువు మధ్యలోనే ఆపేసింది. తనకు నచ్చిన చిత్రలేఖనం, వాల్



పెయింటింగ్ లో మంచి ప్రావీణ్యత చూపెడుతుండటంతో మిత్రుల ద్వార విషయం తెలుసుకొన్న మేయర్ జక్క వెంకట్ రెడ్డి పీర్జాదుగుడ మున్సిపల్ కార్యాలయంలో విద్యార్థిని మనీషాకు రూ.50వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఉన్నతమైన చదువులు చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మేయర్, కార్పొరేటర్లు, నాయకులకు విద్యార్థిని మనీష ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్, కోడె పోచయ్య, ఏంపల్ల అనంత రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బైటింటి ఈశ్వర్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్, ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండలాన్ని అన్ని రకాల అభివృద్ధి చేస్తా

## - ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**గుండాల, క్విక్ టుడే :** గుండాల మండలంలో సిసి రోడ్లను ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య ప్రారంభించి మాట్లాడుతూ మండలంలోని బండ కొత్తపెల్లి వస్తా కొండూరు పెద్దపడిశాల తుర్కల శాపురం అంబాల నూనె గూడెం సీతారాంపురం గ్రామాల్లో సీసీ రోడ్ల పనులను ప్రారంభించి మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో కోటి 6 లక్షలు సీసీ రోడ్ల పనులు ప్రారంభించామని జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పిఆర్ రోడ్లను ఆర్ అండ్ బి రోడ్డుగా ఏర్పాటు చేస్తామని అన్నారు. మండలంలో నవాభూ పేట రిజర్వాయర్ ద్వారా సాగునీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని ఈ వారంలోపు ప్రతి గ్రామంలో కుంటల చెరువులను నింపుతామని అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు నిర్మించుకునేందుకు ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటికే ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ 500 రూపాయల గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు అర్హులైన ప్రతి మహిళకు 2500 అందించేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉందని అన్నారు ప్రజలకు నాయకుడు కాకుండా సేవకునిగా సేవ చేస్తానని అన్నారు. అందుకు ప్రజల సహకారం ఎన్నుకున్న ఈ ప్రభుత్వంలో సోనియా గాంధీ ఇచ్చిన 6 గ్యారంటీలో భాగంగా ఆలేరు నియోజకవర్గంలో 3600 ఇల్లు నిర్మించుకునేందుకు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు కోటి రూపాయలు అందజేస్తామని అన్నారు ఈ ప్రభుత్వం ప్రజాల ప్రభుత్వం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, జిల్లా కోఆప్షన్ ఎండి ఖలీల్, వైస్ ఎంపిపి మహేశ్వరం మహేందర్ రెడ్డి, ఎంపీడీవో దేవిక, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండేం సంజీవరెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరరపు యాదగిరి గౌడ్, ఇమ్మడి దశరథ, చిందం ప్రకాష్, ఎంపీటీసీలు మాజి సర్పంచులు పి ఎ సి ఎస్ చైర్మన్ లింగాల బిక్షం, ద్యాప కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, కోలుకోండ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు కానిస్టేబుళ్ల కు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి

- పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విదంగా పనిచేయాలి
- నల్లగొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి



**నల్లగొండ. మార్చి 12 ( క్విక్ టుడే) :**
పదోన్నతి పొందిన కానిస్టేబుళ్లకు పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ముగ్గురు కానిస్టేబుళ్ల కు హెడ్ కానిస్టేబుళ్లు గా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ పట్టీలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలతో మమేకం అవుతూ బాధ్యతతో పని చేసి ప్రజల యొక్క మన్ననలు పొందే విధంగా పని చేయాలి అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా ఉంటూ వారి యొక్క సమస్యల అడిగి తెలుసుకొని బాధితులకు సరిఅయిన న్యాయం జరిగే విదంగా పనిచేయాలని అన్నారు. అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందని, దానిని పెంపొందే దిశగా పనిచేసి నల్లగొండ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు.

# కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత చెక్కు అందజేత

**పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని భరోసా : ఎస్పీ చందనా దీప్తి**



**నల్లగొండ, మార్చి 12 (క్విక్ టుడే) :** జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏ.హెచ్.టి.యు విభాగం లో పనిచేస్తూ గుండెపోటు తో మృతి చెందిన కానిస్టేబుల్ నజీర్ సతీమణి సనా సమ్రీన్ కి రెండు లక్షల రూపాయలు అందజేసి జిల్లా ఎస్పీ చందనా దీప్తి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని చెప్పారు. పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE
INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
9885119830
7013672656
8106654775
Chowdariguda, Venkat Sai Nagar, Phase 1

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

## గుండాల మండలానికి సాగు నీరు అందించాలని ఎమ్మెల్యేకు వినతి



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వస్తా కొండూరు బండ కొత్తపెల్లి గ్రామాలకు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వచ్చిన సందర్భంగా మండలానికి సాగునీరు అందించాలని ఆయనకు వినతి పత్రం అందజేశారు. గుండాల మండలం తరఫున వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో వస్తాకొండూర్ టిఆర్ఎస్ గ్రామ శాఖ తరఫున ప్రస్తుత నీటి ఎద్దడి కారణంగా గ్రామాల్లోని రైతుల పంట పొలాలు ఎండిపోతున్నాయని తెలిపారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి బావులు బోర్లు నీరు లేక పంట చివరి దశలో నష్టపోయేటువంటి ప్రమాదం ఉన్నందున నవాబుపేట రిజర్వాయర్ నుండి కాలువల ద్వారా నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే స్పందించి రెండు మూడు రోజులలో నీటిని విడుదల చేయిస్తాను అని హామీ ఇచ్చారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలి



**గుండాల,క్విక్ టుడే,** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పెద్ద పడిశాల గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య గుండాల మండల గ్రామ పంచా యతీ కార్మికుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ యూనియన్ తరపున వినతిపత్రం అంద జేశారు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని గత ఆరు నెలలుగా ప్రభుత్వం సబ్ ట్రెజరీ నిబంధనను తొలగించి 51వ జీవో రద్దు చేయాలని ప్రతినెల ఒకటో తారీకు జీతాలు అందజేస్తూ చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్న కార్మికులకు కనీస వేతనం అందజేస్తూ ఎవరి పనులు వారు చేసుకు నే విధంగా ప్రభుత్వం జీవోను సరిచేయాలని అన్నారు ఇప్పటికే చాలామంది ట్రాక్టర్ డ్రైవర్లు పనిచేస్తూ శిక్షణ సరిగా లేనందున ఎన్నో కుటుంబాలు రుణపడ్డాయని వారికి ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు శేఖర్ ఉపాధ్యక్షుడు ఇటికాల పరశురాములు మల్లేష్ సోమయ్య మంజుల బుచ్చమ్మ పాల్గొనడం జరిగింది

(మొదటి పేజీ తరువాయి)

### సార్వత్రిక ఎన్నికలపై

హాజరయ్యారు. ఎన్ని కల నిర్వహణలో పరిశీలకులది క్రియాశీలక పాత్ర. అందుకే ఎన్నికల సంఘం నిబంధనలను పాటించే విధంగా స్పష్టమైన ఆదేశాలను కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చింది. పరిశీలకుల వాహనాలకు జీపీఎస్ సిస్టమ్ ఉండే విధంగా చర్యలు తీసుకోనున్నారు.ఎన్నికలపై ఫిర్యాదు కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ, మెయిల్ నంబర్స్ కు తగిన ప్రచారం కల్పించాలని రాజీవ్ కుమార్ దిశానిర్దేశం చేశారు.

### దేశవ్యాప్తంగా మరో

కలబురగి – సర్ ఎం విశ్వేశ్వరయ్య, రాంచీ – వారణాసి, ఖజురహో– ఢిల్లీ (నిజాముద్దీన్) ప్రాంతాలు ఉన్నాయి. ఈ రైళ్లు 45 రూట్లలో ప్రయాణించనున్నాయి. పూరీనుంచి విశాఖ, సికింద్రాబాద్ నుంచి విశాఖ మధ్య వందేభారత్ పరుగులు మొదలయ్యాయి. అహ్మదాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ రెండు సహా మొత్తం 10 కొత్త హైస్పీడ్ వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు.

### పదేళ్ల మోడీ విజయాలు

అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సోషల్ మీడియా ద్వారా ప్రతి ఇంటికీ బీజేపీని తీసుకెళ్లాలని సూచించారు. దేశంలో 400 ఎంపీ సీట్లు గెలవడమే బీజేపీ లక్ష్యం అని అన్నారు. ఏప్రిల్, మేలో జరిగే ఎన్నికలతో మళ్లీ అధికారంలోకి బీజేపీ వస్తుందని అన్నారు.

### కాంగ్రెస్ పాలనలో

చెప్పి ఇదే ఎస్సారార్ కళాశాల మైదానంలో.. ఇదే రాత్రి సమయంలో మే 17న 48 డిగ్రీల ఎండ. అయినా తెలంగాణ ఉద్యమం కోసం ఊపిరిలూదాలని వస్తే ఆనాడు వస్తే తెలంగాణ జెండాను ఆకాశమంత ఎత్తు ఎత్తిన గడ్డ ఈ గడ్డ. ఈ కరీంనగర్ గడ్డ మట్టినే బొట్టుగా పెట్టుకొని.. పిడికిలెత్తి కార్యాచరణ చెప్పి ఉద్యమం కోసం బయలుదేరినట్లు వివరించారు. ఆ తర్వాత కథంతా మీకు తెలుసు. ముందుండి మీరే నన్ను నడిపించారు.

### కోటిమంది మహిళలను

మళ్లీ రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తానని కేసీఆర్ పదేళ్లు డబ్బా కొట్టారు. పదేళ్ల లో ఎంతమందికి ఇచ్చారో చెప్పాలి. మహిళా సంఘాల కోసం ప్రత్యేకంగా 100 మార్కెట్లు నిర్మించి, వారి ఉత్పత్తుల విక్రయం కోసం స్టాళ్లు ఏర్పాటు చేయిస్తాం అన్నారు. సీఎం కుర్చీలో పాలమూరు బిడ్డ కూర్చుంటే కొందరికి కడుపు మండుతోంది. మహిళలు గెలిపించిన ప్రభుత్వా న్ని కూలగొట్టాలని కేసీఆర్, మోదీ కలిసి కుట్ర లు చేస్తున్నారు. రైతుల పంటలు కొనని మోదీకి ఎందుకు ఓటు వేయాలి.

### రైలు పట్టాలపై జీవితం

సర్కారు ఈ చర్యలను చేపట్టిందంటూ కొందరు తప్పుపడు తున్నారు. అవన్నీ ఆరోపణలు మాత్రమే. నా జీవితాన్ని రైలు పట్టాలపైనే ప్రారంభించా. గతంలో మన రైల్వేల పరిస్థితి ఎంతో అధ్వాన్నంగా ఉండేది. ఇప్పుడెల ఉందో ప్రజలు గమనించాలన్నారు. అందుకే ఆ కష్టాల గురించి నాకు బాగా తెలుసు. గత తరాలు అనుభవించిన బాధలను భవిష్యత్తు తరాలకు ఇవ్వకుండా ఉండడమే మోదీ గ్యారెంటీ‘ అని అన్నారు. పదేళ్లుగా రైల్వేల అభివృద్ధికి భాజపా ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. గతంతో పోలిస్తే ఆరింతల అధిక మొత్తాన్ని ఖర్చు పెట్టినట్లు తెలిపారు.

# గడువు పొడిగింపు.. మరో 3 నెలలు

## ఉచితంగా ఆధార్ అప్‌డేట్ చేసుకోవచ్చు

**ఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఆన్‌లైన్‌లో ఉచితంగా ఆధార్ వివరాలు అప్‌డేట్ చేసకునేందుకు కల్పించిన గడువును మరోసారి పొడిగించింది. ప్రస్తుత గడువు మార్చి 14తో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరో మూడు నెలలు గడువు ఇస్తున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఉడాయ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. దీంతో జూన్ 14 వరకు ఉచితంగా ఆధార్‌లో మార్పులు చేసుకోవచ్చు. ఇప్పటికే రెండుసార్లు గడువును పెంచిన విషయం తెలిసిందే.తొలుత 2023 మార్చి15గా ఉన్న గడువును డిసెంబర్ 14 వరకు పొడిగించింది. తర్వాత 2024 మార్చి 14 వరకు అప్‌డేట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. తాజాగా మరోసారి గడువు తేదీని పొడిగించింది. ఆధార్ అప్‌డేట్ కోసం ప్రజల నుంచి విశేష స్పందన వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉడాయ్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయిన వారు తమ డెమోగ్రఫిక్ వివరాలు అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఉడాయ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయ్యి లేటెస్ట్ గుర్తింపు కార్డు, అడ్రస్ వివరాలను సబ్మిట్ చేయాలి. రేషన్ కార్డు, ఓటర్ ఐడీ, కిసాన్ ఫొటో పాస్‌బుక్, పాస్‌పోర్ట్ వంటివి గుర్తింపు, చిరునామా రెండింటికీ ధ్రువీకరణ పత్రాలుగా వినియోగించుకోవచ్చు. టీసీ, మార్క్‌షీట్, పాన్, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి గుర్తింపు ధ్రువీకరణ పత్రంగా ఉపయోగపడతాయని తెలిపింది. విద్యుత్, నీటి, గ్యాస్, టెలిఫోన్ బిల్లులను (మూడు నెలలకు మించని) చిరునామా ధ్రువీకరణ పత్రంగా వినియోగించుకోవచ్చని ఉడాయ్ పేర్కొంది. ఉచిత సేవలు ‘మై ఆధార్’ పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపింది.ఆధార్ అప్‌డేట్ ఎందుకు?ఆధార్ ప్రారంభించిన తొలినాళ్లలో తీసుకున్న వారి కార్డుల వినియోగంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రధానంగా ఫొటోలు, చిరునామాల మార్పు, తప్పొప్పులతో తిరస్కరణకు గురవుతున్నాయి. దీంతో, వారు అనేక ఇక్కట్లకు గురికావాల్సి వస్తున్నది. దీనిపై విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థకు కూడా పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఆధార్ కార్డుల సవరణతోపాటు అప్‌డేట్ చేసుకునే అవకాశం



కల్పించింది. 2014 కంటే ముందు ఆధార్ పొందిన వారు తమ వివరాలను అప్డేట్ చేసుకోవాలని సూచిస్తూ, ఉత్తర్వులు విడుదల చేసింది. కార్డు నవీకరణ చేసుకునేందుకు జూన్14 వరకు గడువు కూడా విధించింది. చిన్నారులకు కార్డు తీసుకుని ఐదేండ్లు దాటితే వేలిముద్రలు, ఫొటోలను కూడా అప్డేట్ చేసుకునే అవకాశం కల్పించింది. పదేళ్ల కింద ఆధార్ కార్డు పొందిన వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని విశిష్ట గుర్తింపు ఉపాధికార సంస్థ(యూఐడీఏఐ) సూచి స్తున్నది.ప్రధానంగా 2010 –18 వరకు ఆధార్ నమోదు చేసుకున్న కార్డుదారులు అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. వివాహానికి ముందు తండ్రి పేరిట ఉన్న మహిళల కార్డులు వివాహానంతరం భర్త పేరు మార్చుకునేందుకు గతంలో వీలు లేకుండే, దీనికి ఆయా స్థానాల్లో కేరాఫ్‌గా మాత్రమే కొన సాగిస్తున్నారు. అయితే, ప్రస్తుతం వాటిని కూడా మార్చు కునేందుకు అవకాశం కల్పించారు. డబ్బు ఏళ్లు దాటిన వారికి నవీకరణలో మినహాయింపునిచ్చారు. తప్పొప్పులు సవరి ంచు కునే వారు తమ పదో తరగతి, పాన్, ఓటర్ కార్డు, పాస్ పోర్టుల్లో ఏదో ఒకటి జతపర్చాల్సి ఉంటుంది. అందులో చిన్నారులకు వారి తల్లిదండ్రుల చేతి ముద్రలతో ఆధార్ కార్డు జారీ చేశారు. ఎలాంటి రుసుం చెల్లించకుండా ఆన్‌లైన్‌లో స్వతహాగా కూడా అప్డేట్ చేసుకునే అవకాశాన్ని యూఐడీఏఐ కల్పించింది. మై ఆధార్ పోర్టల్, ఎం–ఆధార్ యాప్ ద్వారా పోర్టల్ ఓపెన్ చేసి ఫోన్ నంబర్ నమోదు చేశాక వచ్చే ఓటీపీతో లాగిన్ అవ్వాలి. ఆధార్ అప్డేట్ చేసుకోవడానికి సంబంధిత ధ్రువీకరణ పత్రాలను నిక్షిప్తం చేసేందుకు డాక్యుమెంట్ అప్డేట్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. అందులో పేరు, ఇతర వివరాలను రుజువు చేస్తూ తగిన ధ్రువపత్రాలు అప్లోడ్ చేయాలి. అనంతరం చిరునామా నిరూపించే పత్రాన్ని అప్‌లోడ్ చేసి సమర్పించాలి. వెంటనే ఆధార్ అప్డేట్ పూర్తయినట్లు ఫోన్ నంబర్‌కు మేసేజ్ వస్తుంది.చార్జీలు ఇలా..ఆధార్ సెంటర్లలో కార్డుల నవీకరణ కోసం ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో మీ సేవ కేంద్రాల్లో రుసుం వసూలుపై స్పష్టమైన నిబంధనలు విధించారు. బయోమెట్రిక్ అప్‌డేట్ కోసం 100, డెమోగ్రాఫిక్ అప్‌డేట్‌కు 50, ఆధార్ డౌన్ లోడ్, కలర్ ప్రింట్‌కు 30 చెల్లించాలి. అందులో సెంటర్ల నిర్వాహకులు తిరకాసు పెట్టినా, అదనంగా డబ్బులు వసూలు చేసినా, సంబంధిత ఆధార్ సెంటర్ కోడ్ నెంబర్‌తో టోల్ ఫ్రీ 1947 నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చు.

# 23 ఏళ్ల చరిత్రలో ఆ ఫైటర్ జెట్ కూలడం ఇదే తొలిసారి..

**హైదరాబాద్:**దేశీయంగా తయారు చేసిన సింగిల్ సీటర్ ఫైటర్ జట్ తేజస్ ఇవాళ రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో ఓ హాస్టల్ కాంప్లెక్స్ సమీపంలో కూలిపోయింది. ఆ వెంటనే మంటలు చెలరేడంతో జట్ పూర్తిగా కాలి బూడిదైంది. జెట్ కూలకముందే పారాచూట్‌తో దూకడంతో పైలట్ సురక్షితంగా బయట పడ్డాడు. అయితే తేజస్ సింగిల్ సీటర్ ఫైటర్ జట్ 23 ఏళ్ల చరిత్రలో అది కూలిపోవడం ఇదే తొలిసారి. ఈ 23 ఏళ్లలో ఒక్కసారి కూడా ఈ ఫైటర్ జట్ కూలిన దాఖలాలు లేవు. ఈ నేపథ్య ంలో తేజస్ సింగిల్ సీట్ ఫైటర్ జట్ గురించి వివరంగా తెలుసుకుందాంసింగిల్ సీటర్ ఫైటర్ జట్ తేజస్‌ను ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో వినియోగిస్తున్నారు. దీంతోపాటు ట్విన్ సీట్ ట్రెయినర్ వేరియంట్‌ను కూడా ఎయిర్‌ఫోర్స్‌లో ఉపయోగిస్తున్నారు. ఎయిర్‌ఫోర్స్‌తోపాటు ఇండియన్ నేవీలో కూడా ట్విన్ సీటర్ వేరియంట్ వినియోగంలో ఉంది.

ఈ లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ తే జస్.. 4.5 జనరేషన్ మల్టీ రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్. అఫెన్సివ్ ఎయిర్ సపోర్టు తీసుకునేలా, గ్రౌండ్ ఆపరేషన్స్‌లో క్లోజ్ కంబాట్ సపోర్టును సమకూర్చేలా ఈ ఎయిర్‌క్రాఫ్ట్‌ను డిజైన్ చేశా రు. ఈ తేజస్ ఫైటర్ జట్ అత్యంత చిన్న ఎయిర్‌క్రాఫ్ట్. విస్తృతంగా వినియోగించేందుకు వీలుపడేలా దీన్ని రూపొందించారు. ప్రస్తుతం భారత వాయుసేనలో 40 తేజస్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు అందుబ ాటులో ఉన్నాయి. మరో 83 తేజస్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కొనుగోలు కోసం ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఆర్డర్ కూడా చేసింది.

అందు కోసం రూ.36,468 కోట్ల డీల్ కూడా కుదుర్చుకుంది.2025 కల్లా పాత కాలపు మిగ్–21 ఎయిర్‌క్రాఫ్ట్‌లను పూర్తిగా తీసేసి వాటి స్థానాన్ని లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు అయిన తేజస్ మార్క్–1 భర్తీ చేయాలని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ నిర్ణయి ంచింది. 1963 నుంచి ఐఏఎఫ్‌లో



సేవలు అందిస్తున్న మిగ్–21ల స్థానంలో తేలికపాటి యుద్ధ విమానాలను తీసుకొచ్చే కార్యక్రమం 1980లలోనే మొదలైంది. 2001 జనవరి 4న తొలి తేజస్ ఫైటర్ జట్ గాల్లోకి ఎగిరింది. ఆ రోజు భారత వైమానిక దళం చరిత్రలో ఓ మైలురాయిగా నిలిచిపోయింది.

# సీఏఏ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చిన కేంద్రం..

## ఎలా దరఖాస్తు చేసుకోవాలంటే..?

**హైదరాబాద్:**వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలుకు మోదీ ప్రభుత్వం సోమవారం నోటిఫికేషన్ జారీచేసిన విషయం తెలిసి ందే. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ చట్టాన్ని కేంద్రం అమ ల్లోకి తెచ్చింది. తాజాగా అర్హులైన వ్యక్తులు దరఖాస్తు చేసుకో వడానికి వీలుగా కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఒక పోర్టల్‌ను ప్రారంభించింది . భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసు కునేందుకు వీలుగా వెబ్ పోర్టల్‌ను మంగళవారం అందు బాటులోకి తెచ్చింది. దీంతోపాటు –2019 పేరుతో మొబైల్ యాప్‌ను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడిం చింది.పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల నుంచి భార త్‌కు శరణార్థులుగా వచ్చిన ముస్లిమేతరులకు మనదేశ పౌర సత్వాన్ని కల్పించడం ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. ఆ దేశాల నుం చి వచ్చిన




ముస్లిమేతరుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వా రికి సత్వరం భారత పౌరసత్వాన్ని కల్పించనున్నారు. అయితే, 2014 డిసెంబర్ 31 కంటే ముందు ఈ మూడు దేశాల నుంచి భారత్‌కు వచ్చిన ముస్లిమేతరులైన హిందువులు, క్రైస్తవులు, జైనులు, పార్సీలు, బౌద్ధులు, సిక్కులకు మాత్రమే ఇవి వర్తిస్తాయి. ఈ దరఖాస్తు ప్రక్రియ అంతా ఆన్ లైన్ ద్వారానే జరుగుతుంది.ఈ చట్టం కింద పౌరసత్వం కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలంటే..?ముందుగా కేంద్రం అందుబాటులోకి తెచ్చిన ‘సీఏఏ, 2019 కింద భారత పౌరసత్వం కోసం అప్లికేషన్ సబ్మిట్’ అనే బటన్‌పై క్లిక్ చేయాలి.ఆ తర్వాత మొబైల్ నంబర్, క్యాప్చా కోడ్‌ను ఎంటర్ చేసి కంటిన్యూ బటన్‌పై క్లిక్ చేస్తే నెక్స్ట్ పేజ్ ఓపెన్ అవుతుంది.అక్కడ పేరు, ఈ మెయిల్ ఐడీ ఇతర వివరాలను నమోదు చేసి సెక్యూరిటీ కోడ్‌ను ఎంటర్ చేయాలి.వివరాలన్నీ నమోదు చేసి సరిచూసుకున్న తర్వాత సబ్మిట్ బటన్ క్లిక్ చేస్తే.. మీ ఈ మెయిల్, మొబైల్‌కు ఓటీపీ వస్తుంది.ఓటీపీని వెరిఫై చేసిన తర్వాత అదనపు ఉంటుంది.

# సీట్ల పంపకం త్వరగా తేల్చండి

## : విపక్ష ఇండియా కూటమి నేతలకు ప్రకాష్ అంబేడ్కర్ లేఖ

**ముంబై :** రానున్న లోక్‌సభ ఎన్నికలకు మహారాష్ట్రలో ఇండియా కూటమి పార్టీలు త్వరగా సీట్ల సర్దుబాటును పూర్తి చేయాలని ఎంవీఏ (మహా వికాస్ అఘాడి) నేతలను బహుజన్ వికాస్ అఘాడి మాజీ చీఫ్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మనవడు ప్రకాష్ అంబేడ్కర్ కోరారు. సీట్ల పంపిణీలో జాప్యంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీల మధ్య విభేదాలతో సీట్ల సర్దుబాటులో జాప్యం తలెత్తడంపై ప్రకాష్ అంబేడ్కర్ విచారం వ్యక్తం చేశారు.కాంగ్రెస్, శివసేన (యూబీటీ) మధ్య దాదాపు పది సీట్లపై, కాంగ్రెస్, సేన, ఎన్సీపీ (ఎస్పీ)ల మధ్య దాదాపు 5




సీట్లపై ఏకాభిప్రాయం కుదరలేదని తాను అర్థం చేసుకున్నానని, అందుకే ఎంవీఏలో సీట్ల సర్దుబాటు ఖరారు కావడంలో జాప్యం జరుగుతున్నదని ప్రకాష్ అంబేడ్కర్ ఎంవీఏ నేతలకు రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు. తాను ఏఐసీసీ మహారాష్ట్ర ఇన్‌చార్జ్ రమేష్ చెన్నితలతో మాట్లాడానని, ఉద్ధవ్ నేతృత్వంలోని శివసేనతో చర్చలు కొలిక్కిరాకపోవడంతో పీటముడి కొనసా గుతున్నదని అన్నారు.బీజేపీ–ఆరెస్సెస్‌లను కూలదోసేందుకు సీట్ల పంపకాలపై నిర్ణయం తీసుకునేందుకు వీలైనంత త్వరగా తనను కలవాలని వీబీఏ నేత ప్రకాష్ కొనసాగుతున్నాయని.

# ఆరు గంటల పెరోల్ తీసుకుని పెళ్లాడిన గ్యాంగ్‌స్టర్



**చండీఘడ్:** గ్యాంగ్‌స్టర్ సందీప్ అలియాస్ కలా జతేది.. ఇవాళ మరో లేడీ గ్యాంగ్‌స్టర్ అనురాధ చౌదరీని పెళ్లి చేసుకున్నాడు. అనురాధను మేడం మింజ్ అని పిలుస్తారు. ఢిల్లీలో భారీ పోలీసు బందోబస్తు మధ్య ఈ గ్యాంగ్‌స్టర్ పెళి వేడుక జరిగింది. హర్యానాలోని సోనిపట్ నుంచి ప్రత్యేకమైన ఎస్‌యూవీలో వెడ్డింగ్ వేదికకు చౌదరీ వచ్చాడు. అతను పెళ్లి కోసం ఆరు గంటల పెరోల్ తీసుకున్నాడు. అతని పెరోల్ సాయంత్రం నాలుగు గంటలకు ముగుస్తుంది. బుధవారం సోనిపాట్‌లో జరగనున్న పోస్ట్ వెడ్డింగ్ వేడుకలు ఆ జంట హాజరుకానున్నది. ద్వారక సెక్టార్3లో ఉన్న సంతోష్ గార్డెన్‌లోని బాంక్వెట్ హాల్ వద్ద భారీగా పోలీసు భద్రతను పెంచారు. గ్యాంగ్‌స్టర్ సందీప్‌కు చెందిన లాయర్ ఆ హాల్‌ను 51వేలకు బుక్ చేశాడు. సందీప్‌పై ఏడు లక్షల రివార్డు ఉన్నది. ఢిల్లీ కోర్టు ఆయన పెళ్లి కోసం ఆరు గంటల పెరోల్ ఇచ్చింది.

# అమల్లోకి పాకిస్థానీ శరణార్థులకు ముందే వచ్చిన హోలీ పండుగ..



**ఢిల్లీ:** పౌరసత్వ సవరణ చట్టం అమల్లోకి రావడంతో పొరుగు దేశాల నుంచి భారత్‌కు వచ్చిన శరణార్థులు సంబురాలు చేసుకుంటున్నారు. కొన్ని చోట్ల పటాకులు కాలుస్తూ, నృత్యాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని చోట్ల రంగులు చల్లుకుంటూ, స్వీట్లు పంచు కుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుం టున్నారు.దేశ రాజధాని ఢిల్లీలోని మంజూ కా తిల్లా ఏరియాలో కూడా పాకిస్థానీ శరణార్థులు సంబురాలు చేసుకున్నారు. మహిళలు ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హోలీ పండుగ ముందే వచ్చిందా..! అన్నట్టుగా వేడుక జరుపుకున్నారు. ఈ సంబురాలకు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు.

# జర్నలిస్ట్ వెంకటేశ్‌పై ఎమ్మెల్యే వివేక్ అనుచరుల దాడి..



**చెన్నూరు:** ప్రజాప్రభుత్వంలో కాంగ్రెస్ మూకలు రెచ్చిపోతున్నాయి. తమకు అనుకూలంగా వార్తలు రాయని జర్నలిస్టులపై హస్తం పార్టీ కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నారు. ఓ పత్రిక జర్నలిస్ట్ వెంకటేష్‌పై చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ అనుచరులు హత్యాయత్నం చేశారు.ఎమ్మెల్యే, అతని అనుచరులు చేస్తున్న ఇసుక మాఫియా, రేషన్ బియ్యం అక్రమ దందాలపై వాస్తవాలు ప్రచురిం చినందుకుగాను తనపై కాంగ్రెస్ గుండాల హత్యాయత్నం చేశారని వెంకటేశ్ చెప్పారు. ఈమేరకు సోషల్ మీడియాలో ఓ వీడియో పోస్ట్ చేశారు. తీవ్రంగా గాయపడిన అతడు ప్రస్తుతం దవాఖానలో చికిత్స పొందుతున్నారు. గతంలో జర్నలిస్ట్ శంకర్‌పై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడిచేసిన విషయం తెలిసిందే.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయి : జగదీష్‌రెడ్డి




**సూర్యాపేట :** కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయి. రాష్ట్రంలో కరువు పరిస్థితులపై సమీక్ష చేసే సోయి ముఖ్యమంత్రి, మంత్రులకు లేకపోయిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి మంత్రులపై ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతాంగాన్ని గాలి వదిలేసి.. వ్యాపారుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు.ఢిల్లీకి డబ్బు మూటలు పంపుతున్నారని ఆరోపించారు. తక్షణమే రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి.. ఆయా జిల్లాల్లో మంత్రులు కరువు మీద సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. కర్ణాటక సీఎంతో ముఖ్యమంత్రితో మాట్లాడి.. ఆల్మట్టి నుంచి పది టీఎంసీలు నీరు విడుదల చేయించాలని సూచించారు. అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలో తీవ్ర ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతామన్నారు.

# శ్రీవారి దర్శనానికి వారికి మినహా ఇతరులకు అనుమతి లేదు



**తిరుమల :** టీటీడీ ధర్మకర్తల మండలి మాజీ సభ్యులకు సంవత్సరంలో కొన్నిసార్లు వారి కుటుంబ సభ్యులతో (భార్య, పిల్లలతో, తల్లి, తండ్రి ) శ్రీవారి దర్శనం చేసుకునే అవకాశం బోర్డు కల్పించిందని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. అయితే కొందరు మాజీ బోర్డు సభ్యులు ఈ నిబంధనకు విరుద్ధంగా తమ కుటుంబ సభ్యులతో కాకుండా ఇతరులను వెంట బెట్టుకొని దర్శనం కొరకు పదే పదే రావడం మంచి పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు.మాజీ బోర్డు సభ్యులు ఆ హోదాలో కేవలం వారి కుటుంబ సభ్యులతో మాత్రమే శ్రీవారి దర్శనానికి రావాలని ఇతరులను వెంట బెట్టుకుని వస్తే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు.తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీతిరుమల లో భక్తుల రద్దీ తగ్గింది. శ్రీవారి దర్శనానికి ఒక కంపార్టుమెంట్‌లో మాత్రమే భక్తులు వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు.

# స్వల్ప లాభంతో ముగిసిన సెన్సెక్స్.. ఫ్లాట్‌గా ముగిసిన నిఫ్టీ..!



**న్యూఢిల్లీ:** దేశీయ స్టాక్ మార్కెట్లు స్వల్ప లాభాల్లో ముగిశాయి. సోమవారం మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిసిన విషయం తెలిసిందే. ఇవాళ ఉదయం సూచీలు ఫ్లాట్‌గా మొదల య్యాయి. ఆ తర్వాత కోలుకొని కోలుకు న్నాయి. ప్రారంభంలో సూచీలు పడిపో యి నా.. తిరిగి పుంజుకున్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 73,516.42 పాయింట్ల వద్ద ట్రేడింగ్ మొదలైంది. ఇంట్రాడేలో కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. ఒక దశలో 74,004.16 పాయింట్ల గరిష్ఠాన్ని నమోదు చేసిం ది. చివరకు 165.32 పాయింట్ల లాభంతో 73,667.96 వద్ద ముగిసింది. నిఫ్టీ ఫ్లాట్‌గా ముగిసింది. కిత్రం సెషన్‌తో పోలిస్తే నిఫ్టీ 22,335.70 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత 22,452.55 పాయింట్ల గరిష్ఠానికి పెరిగింది.ఆ తర్వాత ఒడిదొ దుకులను ఎదుర్కొన్నది. చివరకు 3.05 పాయింట్లు పెరిగి.. 22,335.70 వద్ద స్థిరప డింది. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, ఎల్‌టీఐఎండ్‌ట్రీ, మారుతీ సుజుకీ, ఇన్ఫో సిస్ టాప్ గెయినర్లు నిలిచాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, సిప్లా, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, అదానీ పోర్ట్స్, ఎస్‌బీఐ నష్టపోయాయి. సెక్టోరల్‌లో ఐటీ మినహా మిగిలిన అన్ని సూచీలు రియాల్టీ ఇం డెక్స్ దాదాపు 3.5 శాతం, పీఎస్‌యూ బ్యాంక్ 2 శాతం చొప్పున క్షీణించగా, క్యాపి టల్ గూడ్స్, ఎఫ్‌ఎంసీజీ, హెల్త్‌కేర్, మెటల్, పవర్ ఇండెక్స్ ఒక్కొక్కటి ఒక్కోశాతం పడి పోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.3 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 2 శాతం పతనమయ్యాయి.

# విపక్ష ఇండియా కూటమి అధికారంలోకి వస్తే సీఏఏ రద్దు : శశి థరూర్

**న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం సీఏఏ నోటిఫికేషన్ జారీ చేయడంపై విపక్షాలు భగ్గుమన్నాయి. సీఏఏ అమలును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించాలని విపక్షాలు యోచిస్తున్నాయి. ఎన్నికలకు ముందు సీఏఏ నోటిఫికేషన్ జారీపై కాంగ్రెస్, టీఎంసీ, శివసేన (యూబీటీ), ఎస్పీ సహా పలు విపక్ష పార్టీలు మండిపడుతున్నాయి. కేంద్రం చర్య రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్న కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష ఇండియా కూటమి అధికారంలోకి వస్తే సీఏఏను రద్దు చేస్తామని ప్రకటించారు.




సీఏఏ చట్టంలో లోటుపాట్లను ప్రస్తావించిన శశి థరూర్ సీఏఏ నైతికంగా, రాజ్యాంగపరంగా సరై ఒది కాదని స్పష్టం చేశారు.విభజన ప్రాతి పదికపై ఓ దేశం మతమే తమ దేశ ప్రాతి పదిక అని చెబుతుండగా, మహాత్మ గాంధీ, నెహ్రూ, మౌలానా అజాద్, డాక్టర్ అం బేద్కర్ మన జాతీయతకు మతం ప్రాతిపదిక కాదని చెప్పారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం కోసం తమ పోరాటం అందరి కోసమని, మనం తయారుచేసుకున్న రాజ్యాంగం, దేశం ప్రతి ఒక్కరి కోసమని శశి థరూర్ పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం సీఏఏ నోటిఫికేషన్ జారీ చేయడంపై శివసేన (యూబీటీ) ప్రతినిధి ఆనంద్ దూబె విస్మయం వ్యక్తం చేశారు. పదేండ్ల కిందట ప్రవేశపెట్టిన సీఏఏను ఎన్నికల షెడ్యూల్ విడుదలకు నాలుగు రోజుల ముందు అమలు చేసేందుకు పూనుకోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నోటిఫికేషన్‌తో ఏం ఆశిస్తున్నారు..సీఏఏను అనూహ్యంగా అమలు చేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఆశించారని, ఎన్నికల కోసమే ఇదంతా చేస్తున్నారని బీజేపీని ఉద్దేశించి దూబె విమర్శలు గుప్పించారు.ఎన్నికల వాతావరణాన్ని ప్రభావితం చేసేందుకు సీఏఏ అమలు ద్వారా దేశంలో అరాచక పరిస్థితులు నెలకొనేలా బీజేపీ వ్యవహరిస్తోందని దుయ్య బట్టారు. ఎన్నికల్లో గెలుపు కోసం బీజేపీ ఎంతకైనా తెగిస్తుందని అన్నారు. ధరల పెరు గుదల, దేశంలో నిరుద్యోగం వంటి ప్రదాన అంశాలపై బీజేపీ నోరు మెదపదని, వారు ఇచ్చిన హామీల అమలుపై ఆసక్తి చూపరని దూబె మండిపడ్డారు. రామ రాజ్యం అంటే ఏంటో బీజేపీకి తెలుసా అని ప్రశ్నించారు. రాముడు తానిచ్చిన మాట కోసం అరణ్యవాసం చేశారని, కానీ బీజేపీ పాలకులు పార్టీలను చీల్చి ప్రత్యర్థులను జైళ్లలో పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం సీఏఏను తెరపైకి తెచ్చారని, కానీ ప్రజలకు అన్నీ తెలుసునని అన్నారు. ఇక సీఏఏ నోటిఫికేషన్‌పై ఎస్పీ నేత ఎస్టీ హసన్ ఆందోళన వ్యక్తం చేశారు. వాస్తవ అంశాల నుంచి ప్రజల్ని పక్కదారి పట్టించేందుకే కేంద్రం సీఏఏను తెరపైకి తీసుకువచ్చిందని దుయ్యబట్టారు.


# ఎన్నికల కోసమే సీఏఏ అమలు

## : కాషాయ పార్టీపై సేన, ఎస్పీ ఫైర్




**ఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం సీఏఏ నోటిఫికేషన్ జారీ చేయడంపై శివసేన (యూబీటీ) ప్రతినిధి ఆనంద్ దూబె విస్మయం వ్యక్తం చేశారు. పదేండ్ల కిందట ప్రవేశపెట్టిన సీఏఏను ఎన్నికల షెడ్యూల్ విడుదలకు నాలుగు రోజుల ముందు అమలు చేసేందుకు పూనుకోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నోటిఫికేషన్‌తో ఏం ఆశిస్తున్నారు..సీఏఏను అనూహ్యంగా అమలు చేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఆశించారని, ఎన్నికల కోసమే ఇదంతా చేస్తున్నారని బీజేపీని ఉద్దేశించి దూబె విమర్శలు గుప్పించారు.ఎన్నికల వాతావరణాన్ని ప్రభావితం చేసేందుకు సీఏఏ అమలు ద్వారా దేశంలో అరాచక పరిస్థితులు నెలకొనేలా బీజేపీ వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఎన్నికల్లో గెలుపు కోసం బీజేపీ ఎంతకైనా తెగిస్తుందని అన్నారు. ధరల పెరుగుదల, దేశంలో నిరుద్యోగం వంటి ప్రదాన అంశాలపై బీజేపీ నోరు మెదపదని, వారు ఇచ్చిన హామీల అమలుపై ఆసక్తి చూపరని దూబె మండిపడ్డారు.రామ రాజ్యం అంటే ఏంటో బీజేపీకి తెలుసా అని ప్రశ్నించారు. రాముడు తానిచ్చిన మాట కోసం అరణ్యవాసం చేశారని, కానీ బీజేపీ పాలకులు పార్టీలను చీల్చి ప్రత్యర్థులను జైళ్లలో పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం సీఏఏను తెరపైకి తెచ్చారని, కానీ ప్రజలకు అన్నీ తెలుసునని అన్నారు. ఇక సీఏఏ నోటిఫికేషన్‌పై ఎస్పీ నేత ఎస్టీ హసన్ ఆందోళన వ్యక్తం చేశారు. వాస్తవ అంశాల నుంచి ప్రజల్ని పక్కదారి పట్టించేందుకే కేంద్రం సీఏఏను తెరపైకి తీసుకువచ్చిందని దుయ్యబట్టారు.

# మరోసారి హర్యానా సీఎంగా మనోహర్ లాల్ ఖట్టర్.. సాయంత్రం ప్రమాణం..?



**ఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల ముందు హర్యానా రాష్ట్రంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. హర్యానాలో లోక్‌సభ ఎన్నికల సీట్ల పంపకంపై బీజేపీ–జేజేపీ కూమిలో విభేదాలు తలెత్తడంతో ముఖ్యమంత్రి పదవికి మనోహర్ లాల్ ఖట్టర్ మంగళవారం రాజీనామా చేశారు. మంత్రి మండలి సభ్యులు కూడా తమ రాజీనామాలను సమర్పించారు.ఈ నేపథ్యంలోనే తాజాగా జేజేపీ రాష్ట్రంలో సొంతంగా ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. సాయంత్రం 4 గంటలలోపు మనోహర్ లాల్ ఖట్టర్ రాష్ట్ర సీఎంగా మరోసారి బాధ్యతలు చేపట్టనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. సీఎంతోపాటు ఇద్దరు డిప్యూటీ సీఎంలు కూడా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉన్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి.

# రాజ్యాంగంపై వివాదాస్పద వ్యాఖ్యలు : రెండో జాబితా నుంచి కర్నాటక ఎంపీ పేరు గల్లంతు



**హైదరాబాద్:** రాజ్యాంగాన్ని మార్చాలని వివాదాస్పద వ్యాఖ్యలతో దుమారం రేపిన కర్నాటక ఎంపీ అనంత్ కుమార్ హెగ్డేకు బీజేపీ గట్టి షాక్ ఇచ్చేలా ఉంది. ఉత్తర కన్నడ నియోజకవర్గం నుంచి అనంత్ కుమార్ హెగ్డేను బరిలో నిల పాలని నిర్ణయించిన బీజేపీ వివాదాస్పద వ్యాఖ్య ల నేపథ్యంలో ఆయన అభ్యర్థిత్వాన్ని రెండో జాబితా నుంచి తొలగించిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రానున్న లోక్‌సభ ఎన్నికలకు బీజేపీ రెండో జాబితాను ఖరారు చేసేందుకు సోమవారం బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) సమావేశమైంది.ఈ భేటీలో గుజరాత్, మహారాష్ట్ర, బిహార్, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, చండీఘఢ్ రాష్ట్రాల్లో దాదాపు 99 మంది అభ్యర్థులను సీఈసీ ఖరారు చేసింది. ఇక రాజ్యాంగంపై దురుసు వ్యాఖ్యలు చేసిన అనంత్ హెగ్డేకు రెండో జాబితాలో బీజేపీ మొండిచేయి చూపనుందని చెబుతున్నారు. ఆయన వ్యాఖ్యలతో పార్టీకి సంబంధం లేదని బీజేపీ ఇప్పటికే స్పష్టం చేసింది. హెగ్డేతో పాటు కర్నాటక నుంచి పలువురు ఎంపీలకు ఈసారి టికెట్లు దక్కే పరిస్థితి లేదని అంటున్నారు.ఉడిపి చిక్‌మంగళూర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి శోభా కరంద్లాజెను బెంగళూర్ నార్త్ సీటుకు పంపించవచ్చని భావిస్తున్నారు. ఆమెకు టికెట్ ఇవ్వద్దని ఉడిపి పార్టీ నేతలు బీజేపీ చీఫ్ జేపీ నడ్డాకు లేఖలు రాశారు. ఇక మైసూర్ నుంచి ప్రతాప్ సింహ, దావణగెరె నుంచి మాజీ కేంద్ర మంత్రి సిద్ధేశ్వర, బళ్లారి నుంచి యరబసి దేవేంద్రప్ప, కొప్పల్ నుంచి కరది సంగన్న అమరప్ప, మంగళూర్ ఎంపీ, రాష్ట్ర బీజేపీ మాజీ చీఫ్ నలిన్ కుమార్ కటీల్‌కు స్థాన చలనం, లేదా టికెట్ల నిరాకరించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# హోళీకి దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక ట్రైన్స్..! పరుగులు తీసేది ఈ రూట్లలోనే..!



**హైదరాబాద్:** ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. హోళీ పండుగ నేపథ్యంలో సికింద్రాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు 12 ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు తెలిపింది. పండుగ నేపథ్యంలో రద్దీని తగ్గించేందుకు ప్రత్యేక రైళ్లను పట్టాలెక్కిస్తున్నట్లు పేర్కొంది. సికింద్రాబాద్–గోమతినగర్ (07219) రైలు ఈ నెల 20న నడుస్తుందని పేర్కొంది. ఈ రైలు సికింద్రాబాద్‌లో ఉదయం 10.45 గంటలకు బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 3.30 గంటలకు గోమతినగర్ చేరుకుంటుందని తెలిపింది.గోమతినగర్–సికింద్రాబాద్ (07220) రైలు 22న మధ్యాహ్నం 2.30గంటలకు బయలుదేరి మరుసటి రోజు రాత్రి 11 గంటలకు గమ్యస్థానం చేరుకుంటుందని పేర్కొంది. 22న సికింద్రాబాద్–సంత్రగాచి (07223) స్పెషల్ ట్రైన్ సికింద్రాబాద్ స్టేషన్ నుంచి ఉదయం 7.05గంటలకు బయలుదేరి.. మరునాడు ఉదయం 10.30 గంటలకు సంత్రగాచి స్టేషన్‌కు చేరుతుంది. ఇక సంత్రగాచి–సికింద్రాబాద్ (07224) రైలు 23న మధ్యాహ్నం 12.20 గంటలకు బయలుదేరి.. మరుసటి రోజు 2.45 గంటలకు చేరుకుంటుంది. ఈ నెల 25న సికింద్రాబాద్–షాలిమార్ (07225) రైలు ఉదయం 4.30 గంటలకు బయలుదేరి మరుసటి రోజున 6.05 గంటలకు షాలిమార్ స్టేషన్‌లో ఉంటుంది.26న షాలిమార్ సికింద్రాబాద్ (07226) స్పెషల్ ట్రైన్ ఉదయం 10 గంటలకు బయలుదేరి.. మరునాడు మధ్యాహ్నం ఒంటిగంటకు సికింద్రాబాద్‌కు చేరుతుంది. ఇక కాచిగూడ–లాల్‌గఢ్ (07053) రైలు 16, 23న, 30న అందుబాటులో ఉంటుంది. ఆయా రోజుల్లో రైలు రాత్రి 9.30 గంటలకు బయలుదేరి రెండురోజుల ప్రయాణం అనంతరం గమ్యస్థానం చేరుతుంది. లాల్‌గఢ్–కాచిగూడ (07054) స్పెషల్ ట్రైన్ 19న, 26, ఏప్రిల్ 2వ తేదీల్లో నడుస్తుంది. ఈ రైలు తేదీల్లో రాత్రి 7.45గంటలకు బయలుదేరి.. రెండురోజుల తర్వాత కాచిగూడ స్టేషన్‌కు చేరుతుందని దక్షిణ మధ్య రైల్వే వివరించింది. ఆయా రైళ్లను వినియోగించుకోవాలని దక్షిణ మధ్య రైల్వే విజ్ఞప్తి చేసింది.

# లోక్‌సభ ఎన్నికలు.. పోటీ నుంచి తప్పుకుంటున్న కాంగ్రెస్ వెటరన్స్ కాంగ్రెస్ పార్టీ



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీ ల సీనియర్లు ఒక్కొక్కరిగా ప్రత్యక్ష ఎన్నికలకు దూరమవుతున్నారు. ఇప్పటికే పార్టీ అధినేత మల్లికార్జునఖర్గే లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయొద్దని నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది. ఆయన దారిలోనే మాజీ ముఖ్యమంత్రులు, పార్టీ సీనియర్లు దిగ్విజయ్ సింగ్, అశోక్ గెహ్లాట్, హరీశ్ రావత్, కమల్‌నాథ్, రాజస్థాన్ మాజీ ఉపముఖ్యమంత్రి సచిన్ పైలట్ కూడా పయనిస్తున్నారు. సోమవారం జరిగిన పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ ల రెండో మీటింగ్‌లో 62 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులపై చర్చజరిగినట్లు తెలుస్తున్నది. ఇందులో గుజరాత్‌లో 14 సీట్లు, రాజస్థాన్ 13, మధ్యప్రదేశ్ 16, అస్సాం 14, ఉత్తరాఖండ్‌లో 5 స్థానాల చొప్పున ఉన్నాయి. ఈ సందర్భంగా ఆయా రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రులు, సీనియర్ నేతలను పరిగణనలోకి తీసుకోనట్లు సమాచారం.

రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ స్థానంలో తన కుమారుడు వైభవ్ గెహ్లాట్‌ను జాలోర్ స్థానం నుంచి పోటీకీ సీఈసీ ఓకే చెప్పినట్లు తెలుస్తున్నది. అదేవిధంగా గెహ్లాట్ సొంత సీటైన జోధ్‌పూర్‌పై ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇక మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్‌నాథ్ కుమారుడు, ఛింద్వారా ఎంపీ నకుల్ నాథ్ తిరిగి అదే స్థానం నుంచి పోటీచేయనున్నారు. కాగా, అనారోగ్య కారణాలతో ఉత్తరాఖండ్ సీఎం హరీశ్ రావత్ లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉంటానని ఇప్పటికే ప్రకటించారు.

తనకు బదులుగా కుమారుడు వీరెందర్ రావత్‌కు హరిద్వార్ టికెట్ కేటాయించాలని పార్టీ అధిష్ఠానాన్ని కోరారు.రాజస్థాన్ మాజీ ఉపముఖ్యమంత్రి సచిన్ పైలట్ కూడా సార్వత్రిక ఎన్నికల్లో పోటీకి విముఖంగా ఉన్నారు. రాష్ట్రంలోని నాలుగు స్థానాల్లో పార్టీని గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అదేవిధంగా తాను ఇన్‌చార్జిగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో విస్తృతంగా పర్యటించడానికి అవకాశం ఉంటుందని ఆయన ఇప్పటికే ప్రకటించారు.

## జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్‌కు ఏఎస్‌క్యూ అవార్డు



**హైదరాబాద్ :** ప్రపంచంలోనే అత్యంత సౌకర్యవంతమైన, సురక్షితమైన విమానయాన సేవలను అందించే విమానాశ్రయాల్లో శంషాబాద్ ఎయిర్‌పోర్టు నిలిచింది. ప్రయాణికుల సంఖ్య, సిబ్బంది పనితీరు, ఆహ్లాదకరమైన వాతావరణం, పరిశుభ్రమైన పరిసరాలను పరిగణనలోకి తీసుకొని నిర్వహించిన రియల్ టైం సర్వేలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విమానాశ్రయాల్లో జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్ నిలిచిందని పేర్కొంది.ఎయిర్‌పోర్ట్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ ఇచ్చే ఎయిర్‌పోర్ట్ సర్వీస్ క్వాలిటీ(ఏఎస్‌క్యూ)లో మంచి స్కోరింగ్‌తో మరోసారి గుర్తింపు లభించింది. 2023 సంవత్సరానికిగాను ఆసియా-పసిఫిక్ ప్రాంతాల్లో 15 నుంచి 25 మిలియన్ల ప్రయాణికులు ప్రయాణించే 400కి పైగా విమానాశ్రయాల్లో పనితీరు ఆధారంగా రూపొందించిన నివేదికలో హైదరాబాద్ విమానాశ్రయం అవార్డును సొంతం చేసుకున్నట్లు వెల్లడించింది.ప్రయాణికుల రాకపోకలు, సిబ్బంది పనితీరు, వసతులు వంటి 30కి పైగా అంశాలను ప్రామాణికంగా చేసుకొని నిర్వహించిన ఈ సర్వేలో మంచి స్కోరింగ్‌తో

ఈ అవార్డును సొంతం చేసుకున్నట్లు, విమా నాశ్రయం ద్వారా ప్రయాణించే వారికి మెరుగైన సేవలకు అధికప్రాధాన్యతనిస్తున్నట్లు జీహెచ్‌ఐఏఎల్ సీఈవో ప్రదీప్ ఫణికర్ అన్నారు. మెరుగైన ఎయిర్‌పోర్టు మౌలిక వసతులు, నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించి విమానాశ్రయ సౌకర్యవంతమైన అనుభవాలను అందించడానికి సహకరిస్తుందన్నారు.

## తగ్గనున్న ఎయిర్‌లైన్స్ నష్టాలు



**న్యూఢిల్లీ :** దేశీయ విమానయాన సంస్థల నష్టాలు క్రమంగా తగ్గుతున్నాయి. ప్రయాణికుల సంఖ్య పెరుగుతుండటం, విమాన ఇంధన ధరలు తగ్గుముఖం పట్టడంతో వచ్చే ఆర్థిక సంవత్సరంలో విమానయాన సంస్థల నష్టాలు రూ.3-4 వేల కోట్లకు తగ్గొచ్చని దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనావేస్తున్నది. విమానాలు వాడే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుండటం, టికెట్ ధరల్లో పెద్దగా మార్పులు చోటుచేసుకోకపోవడం ఇందుకు కారణమని విశ్లేషించింది. ఫిబ్రవరి నెలలో దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య 127.5 లక్షలకు చేరుకునే అవకాశం ఉన్నదని పేర్కొంది.కాగా,

ప్రాట్ అండ్ విట్నీ(పీఅండ్‌డబ్ల్యూ)కి చెందిన విమాన ఇంజిన్లలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో దేశీయ విమానయాన సంస్థలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. ముఖ్యంగా పలు విమానయాన సంస్థలు భారీ స్థాయిలో తమ సర్వీసులను రద్దు చేసుకుంటున్నాయి. దీంతో విమానాల సరఫరాలో సవాళ్లను ఎదు ర్కొంటున్నాయి. ముఖ్యంగా దేశీయ విమాయాన దిగ్గజం సంస్థ ఇండిగో ఏకంగా 70 విమాన సర్వీసులను నేలపట్టునే నిలిచిపోయాయి. ప్రస్తుత నెలలోనూ ఇదే తీరు కొనసాగనున్నదని తెలిపింది.

## ఫండ్స్‌లో పెరుగుతున్న మహిళల వాటా



**న్యూఢిల్లీ :** మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడిచేసే మహిళా ఇన్వెస్టర్లు క్రమేపీ పెరుగుతున్నారు. ఫండ్స్ ఫోలియోల్లో 2017 మార్చిలో 15 శాతం ఉన్న మహిళల వాటా 2023 డిసెంబర్‌కల్లా 21 శాతానికి చేరినట్టు అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ (యాంఫి) తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలోని మొత్తం ఆస్తులు ఈ ఏడాది ఫిబ్రవరిలో రూ.50 లక్షల కోట్ల మార్క్‌ను దాటిన సంగతి తెలిసిందే.ఎద్ద సంఖ్యలో ఇన్వెస్టర్లు తమ పొదుపును ఫండ్స్‌లోకి మళ్లించడం ఇందుకు కారణమని, ఇందులో నగర ప్రాంతాల్లోని మహిళా ఫోలియోలు 17 శాతం నుంచి 28 శాతానికి పెరగ్గా, పట్టణ మహిళల వాటా 15 శాతం నుంచి 18 శాతానికి చేరినట్టు యాంఫి డాటా ఆధారంగా క్రిసిల్ తయారుచేసిన నివేదిక తెలిపింది. మొత్తం మహిళా ఇన్వెస్టర్లలో 25-44 వయస్సుగలవారు 50 శాతం ఉన్నారన్నది. ఇదే సమయంలో మహిళా మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్ల సంఖ్య 42,000 మార్క్‌ను సమీపిస్తున్నదని, ఈ డిస్ట్రిబ్యూటర్ల నిర్వహణలోని మొత్తం ఆస్తుల విలువ రూ. 1 లక్ష కోట్లకు చేరిందని క్రిసిల్ వివరించింది.

## వృద్ధిపై గొప్పలు చెప్పి సరిపెట్టొద్దు..



**ముంబై :** భారత్ తన జీడీపీ వృద్ధి రేటును ఇతర దేశాలతో పోల్చుకుని, మిన్నగా ఉందంటూ సంబరపడటం సరికాదని, వాస్తవానికి మన దేశంలో ఉపాధి కల్పనకు అవసరమైన వృద్ధి సాధనపై దృష్టినిలపాలని ఆర్బీఐ మాజీ గవర్నర్ విరాల్ ఆచార్య సూచించారు. జాబ్స్ మార్కెట్లో ప్రవేశిస్తున్నవారికి ఉద్యోగాల సృష్టి కోసం అవసరమైన వృద్ధి రేటుపై ఆలోచనమాని, మిగతా ప్రపంచంతో పోల్చుకుని ఉపయోగం లేదన్నారు. యూట్యూబ్‌లో ఒక పాడ్‌కాస్ట్‌లో ఆచార్య మాట్లాడుతూ భారత్ తన ఆలోచనా విధానాన్ని మారుచకోవాలని, ఇతర దేశాలతో పోలిక కేవలం ఐఎంఎఫ్ టేబుల్స్ మీదకే పనికొస్తుందని, దానిబదులు మరిన్ని ఉద్యోగాలు సృష్టించడానికి అవసరమైన వృద్ధిపై దృష్టి నిలపాలన్నారు. ప్రభుత్వం కొత్త విధానాలు రూపొందిస్తున్నా, దురదృష్టవశాత్తూ అంతటి వృద్ధిని మనం సాధించలేకపోయామన్నారు.

## ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటేలా దేవాలయాల అభివృద్ధి



**హైదరాబాద్ :** తెలంగాణ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటేలా రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి తమ ప్రభు త్వం కట్టుబడి ఉందని మంత్రి పొంగులేటి శ్రీని వాస్ రెడ్డిఅన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా మాటల్లో కాకుండ చేతల్లో చూపిస్తామన్నారు. వరంగల్‌లోని కాళోజీ కళాక్షేత్రం పనుల పురోగతి, భద్రకాళి దేవస్థానం అభివృద్ధి పనులపై మంగళవారం సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, అధికారులతో సమీక్షించారు.చారిత్రాత్మక భద్రకాళి దేవస్థానం అభివృద్ధి పనులను ఆగమశాస్త్ర ప్రకారం నిర్మాణాలను చేపట్టాలని, ఈ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. 30 కోట్ల రూపాయలతో దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తున్నామని

ఇందులో 20 కోట్ల రూపాయలను కింద, 10 కోట్ల రూపాయలను కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) సమకూరుస్తుందని పేర్కొన్నారు. కాళోజీ నారాయణరావు కళాక్షేత్ర పనులను రెండు నెలల్లో పూర్తి చేయాలని, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరక్ దాన కిశోర్, దేవాదాయ శాఖ కమిషనర్ వి.అనిల్ కుమార్, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయిక్ పాల్గొన్నారు.

# బైజూస్ ఆఫీసులు మూసివేత..

## వర్క్‌ఫ్రం హెూం చేయండంటూ ఉద్యోగులను కోరిన సంస్థ..!

**హైదరాబాద్:**ఒకప్పుడు ప్రపంచంలోనే మోస్ట్ వాల్యూడ్ ఎడ్‌టెక్ కంపెనీగా ఉన్న బైజూస్ ఇప్పుడు పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో కొట్టుమిట్టాడుతోంది. తీవ్ర ద్రవ్య కొరతను ఎదుర్కొంటోంది. సంస్థలోని ఉద్యో గులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో సంస్థ తాజాగా కీలక నిర్ణయం తీసు కుంది.ఖర్చు తగ్గింపు చర్యల్లో భాగంగా బెంగళూరు ప్రధాన కార్యాలయం తప్ప దేశవ్యాప్తంగా ఉన్న ఆఫీసులన్నింటినీ మూసివేయాలని నిర్ణయించింది . ఈ మేరకు సంబంధిత వర్గాలు వెల్లడి ంచినట్లుగా జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. బెంగళూరు నాలెడ్జ్ పార్కులోని ఐబీసీ వద్ద ఉన్న ప్రధాన కార్యాలయం ఒకటి మాత్రమే కొనసాగుతుందని స్పష్టం చేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఆఫీసుల మూసివేత ప్రక్రియ గత కొన్ని నెలలుగా కొనసాగుతోందని తెలి పాయి. ఆయా ప్రాంతాల్లో బైజూస్ ఆఫీసుల లీజు గడువులు ముగిసిన వెంటనే ఎక్కడికక్కడ ఆఫీసులు మూసివేస్తున్నట్లు తెలిపాయి.

దేశవ్యాప్తంగా బైజూస్ సంస్థలో సుమారు 14,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వారందరినీ ఇంటి నుంచే పనిచేయాల్సిందిగా సంస్థ కోరినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్న 1000 మంది సిబ్బంది సహా దేశ వ్యాప్తంగా ఉన్న 300 ట్యూషన్ కేంద్రాల సిబ్బందికి మాత్రం వర్క్ ఫ్రం హెూమ్ వర్తించదు. ట్యూ షన్ కేంద్రాలు యథాతథంగా పనిచేస్తాయని సంబంధిత వర్గాలు చెప్పినట్లుగా సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఆరు నుంచి 10వ తరగతి విద్యార్థులు ఈ కేంద్రాలకు వచ్చి విద్యను అభ్యసిస్తూ ఉండటంతో వాటిని




యథాతథంగా కొనసాగించాలని కంపెనీ నిర్ణయించినట్లు నివేదికలు వెల్లడించాయి.

# కుప్పకూలాయ్.. దేశీయ స్టాక్ మార్కెట్లు

## సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి

**ముంబై :** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలకుతోడు మెటల్, బ్యాంకింగ్ షేర్లలో నమోదైన అమ్మకాల ఒత్తిడితో సూచీలు కుప్పకూలాయి. ఉదయం ఆరంభం నుంచీ నష్టాల్లోనే కదలాడుతున్న మార్కెట్లు.. ఆఖరుదాకా అదే వరుసలో పయనించాయి. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 616.75 పాయింట్లు లేదా 0.83 శాతం దిగజారి 73,502.64 వద్ద ముగిసింది. ఒకానొక దశలో 685.48 పాయింట్లు కోల్పోవడం గమనార్హం. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 160.90 పాయింట్లు లేదా 0.72 శాతం పడిపోయి 22,332.65 వద్ద స్థిరపడింది. దీంతో రెండు రోజుల ర్యాలీకి బ్రేక్ పడినట్టైంది.స్మాల్‌క్యాప్ ధమాల్‌స్మాల్‌క్యాప్ షేర్లు భారీగా క్షీణించాయి. బీఎస్ఈలో ఏకంగా 2.01 శాతం పతనమయ్యాయి. రిటైల్ ఇన్వెస్టర్లలో నెలకొన్న భయాందోళనలే ఈ పరిస్థితికి దారితీసినట్టు మార్కెట్ నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. ఇక మిడ్‌క్యాప్ షేర్లూ 0.24 శాతం కోల్పోయాయి. కాగా, సెన్సెక్స్ షేర్లలో పవర్ గ్రిడ్, టాటా స్టీల్ 2 శాతానికిపైగా పడిపోయాయి. ఇక ఎలక్షన్ కమీషన్‌కు ఎలక్టోరల్ బాండ్ల వివరాలను సమర్పించడానికి మరింత సమయాన్నివ్వాలని కోరుతూ ఎస్బీఐ వేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తోసిపుచ్చిన నేపథ్యంలో ఆ సంస్థ షేర్లు 2 శాతం దిగజారాయి.మంగళవారం పనివేళలు ముగిసేలోపు పోల్ బాండ్లకు సంబంధించిన డాటాను ఈసీకి ఇవ్వాల్సిందేనని సుప్రీం తేల్చిచెప్పింది. తమ ఆదేశాలను



బేఖాతరు చేస్తే తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందని కూడా హెచ్చరించింది. మరోవైపు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్బీఐ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హిందుస్థాన్ యునిలివర్, ఎన్టీపీసీ షేర్లూ పెద్ద ఎత్తునే నష్టపోయాయి. 'ముగింపు ధరల ఆధారంగా నిఫ్టీని వృద్ధి కోణంలో చూస్తే.. తక్షణ నిరోధాన్ని 22,400 వద్ద గుర్తించాం. అలాగే స్వల్ప కాలంలో 22,200-22,250 శ్రేణికి తగ్గవచ్చు' అని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ టెక్నికల్ సీనియర్ అనలిస్ట్ రూపక్ దే అన్నారు.రంగాలవారీగా..టెలీకమ్యూనికేషన్స్ షేర్లు 2.40 శాతం నష్టాలను చవిచూశాయి. ఆ తర్వాత మెటల్ (1.39 శాతం), యుటిలిటీస్ (1.25 శాతం), రియల్టీ (1.16 శాతం), ఎనర్జీ (1.15 శాతం) షేర్లు పడిపోయాయి. 'అంతర్జాతీయ మార్కెట్లలో కొనసాగిన లాభాల స్వీకరణ, వడ్డీరేట్ల కోతలపై అనిశ్చితి.. దేశీయ మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి' అని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రిసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ అన్నారు. ఇదిలావుంటే అంతర్జాతీయంగా.. ఆసియా మార్కెట్లలో జపాన్, దక్షిణ కొరియా సూచీలు నష్టపోయాయి. హాంకాంగ్, చైనా మాత్రం లాభపడ్డాయి. శుక్రవారం అమెరికా స్టాక్ మార్కెట్లూ నష్టాల్లోనే ముగిసిన సంగతి విదితమే.లక్షల కోట్లు ఆవిరిస్టాక్ మార్కెట్లలో చోటుచేసుకున్న భారీ నష్టాలు.. ఈ ఒక్కరోజే మదుపరుల సంపదను లక్షల కోట్ల రూపాయల్లో కరిగించేశాయి. బీఎస్ఈలో నమోదైన సంస్థల మార్కెట్ విలువ సోమవారం దాదాపు రూ.3.1 లక్షల కోట్లు హరించుకుపోయింది. గురువారం ముగింపుతో చూస్తే రూ.392.8 లక్షల కోట్ల నుంచి రూ.389.7 లక్షల కోట్లకు దిగివచ్చింది. గతవారం చివరిరోజైన గురువారం విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) దేశీయ ఈక్విటీ మార్కెట్లలోకి రూ.7,304.11 కోట్ల పెట్టుబడులను తెచ్చారు.75వేలకు నిఫ్టీ?2030-31కల్లా ఎన్ఎస్ఈ నిఫ్టీ 50,000 పాయింట్ల మార్కును తాకగలదని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చైర్మన్, సహ వ్యవస్థాపకులు రామ్‌డియో అగర్వాల్ అంటున్నారు. ఈ క్రమంలోనే వచ్చే పదేండ్లలో 75,000 పాయింట్ల స్థాయికి చేరుతుందన్న అంచనానూ వెలిబుచ్చారు. ఆర్థిక వ్యవస్థలో విస్తృత శ్రేణిలో జరుగుతున్న రికవరీనే ఇందుకు కారణమని ఆయన పేర్కొన్నారు. రాబోయే ఐదేండ్లకుగాను ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డిఫెన్స్, క్యాపిటల్ మార్కెట్స్‌దే హవా అన్నారు. వీటిల్లో పెట్టుబడులకు బోలెడు అవకాశాలున్నాయని, వాటిని అందిపుచ్చుకుంటే లాభాల పంటేనన్నారు.

# జోరుగా మొబైల్స్ తయారీ దేశంలో

## మొబైల్ ఫోన్ల తయారీ జోరుగా సాగుతున్నది

**న్యూఢిల్లీ :** దేశంలో మొబైల్ ఫోన్ల తయారీ జోరుగా సాగుతున్నది. ఈ క్రమంలోనే గడిచిన పదేండ్లలో 21 రెట్లు ఎగిసి విలువపరంగా రూ.4.10 లక్షల కోట్లకు మొబైల్ ఫోన్ తయారీ చేరుతున్నట్టు ఇండియా సెల్యులార్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) తాజాగా తెలిపింది. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల (పీఎల్ఐ) వంటివి ఇండస్ట్రీకి కలిసొచ్చాయని అభిప్రాయపడింది.ముఖ్యంగా అంతర్జాతీయ సంస్థలు దేశీయ మొబైల్ ఫోన్ తయారీలోకి రావడం.. స్థానికంగా ఉత్పత్తిని పరుగులు పెట్టించిందని ఓ ప్రకటనలో ఐసీఈఏ పేర్కొన్నది. అలాగే మొత్తం దేశీయ మొబైల్ ఫోన్ల డిమాండ్‌లో 97 శాతం ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయని, ఈ ఆర్థిక సంవత్సరం (2023-24) భారత్‌లో జరిగిన మొబైల్ ఫోన్ల ఉత్పత్తిలో 30 శాతం ఎగుమతయ్యాయని ఈ సందర్భంగా ఐసీఈఏ వివరించింది.బడా సంస్థల హవాప్రస్తుతం స్మార్ట్‌ఫోన్ల యుగం నడుస్తున్నది. మార్కెట్‌లో ఎక్కడచూసినా స్మార్ట్‌ఫోన్ అమ్మకాలు, వాటి వినియోగదారులే మరి. ఈ క్రమంలోనే యాపిల్, సామ్‌సంగ్ వంటి ప్రపంచ శ్రేణి కంపెనీలూ భారత్‌లోకి వచ్చేశాయి. ఇక్కడ తయా



రుచేసి వాటిని విదేశాలకు ఎగుమతి చేస్తున్నాయి. దేశీయ మొబైల్ ఫోన్ ఎగుమతుల పెరుగుదలలో యాపిల్, సామ్‌సంగ్‌లది కీలకపాత్రేనని కూడా తేలింది. బ్రిటన్, నెదర్లాండ్స్, ఆస్ట్రియా, ఇటలీ దేశాలతోపాటు మిడిల్ ఈస్ట్, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా మార్కెట్లలోకీ భారత్‌లో తయారైన స్మార్ట్‌ఫోన్లు వెళ్తుండటం విశేషం.ఈ నేపథ్యంలోనే దేశీయ ఎగుమతుల్లో మొబైల్ ఫోన్లు ఐదో స్థానంలో ఉన్నట్టు ఐసీఈఏ చెప్తున్నది. 2014లో దేశంలో కేవలం 2 మొబైల్ ఫోన్ తయారీ ఫ్యాక్టరీలే ఉన్నాయని, అలాంటిదిప్పుడు మొబైల్ ఫోన్ల తయారీలో భారత్.. ప్రపంచంలోనే రెండో స్థానంలోకి ఎదిగిందన్నది. ఫాక్స్‌కాన్, పెగట్రాన్, రైజింగ్ స్టార్, విస్ట్రన్ వంటి దిగ్గజ సంస్థలు భారత్‌లో ప్లాంట్లను పెట్టి మొబైల్ ఫోన్ల తయారీకి దన్నుగా నిలుస్తున్నట్టు ఐసీఈఏ తెలిపింది. నొయిడాలో సామ్‌సంగ్‌కున్న ప్లాంట్.. ఆ కంపెనీకి ప్రపంచంలోనే రెండో అతిపెద్దదని వివరిం చింది .మున్ముందు మరింతగా..ప్రపంచంలోనే అత్యంత జనాభా కలిగిన దేశంగా భారత్‌కు మార్కెట్‌లో విస్తృత అవకాశాలు లభిస్తున్నాయి. పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా అన్ని వస్తూత్పత్తుల వినియోగం కూడా పెరిగిపోతున్నది. దీంతో స్మా ర్ట్‌ఫోన్లకూ డిమాండ్ ఏటేటా పెరుగుతున్నది. ఇప్పటికే ఉన్న 4జీతోపాటు విస్తరిస్తున్న 5జీ సేవలతో స్మార్ట్‌ఫోన్ల వినియోగం ఇంకా పెరుగుతుందన్న అంచనాలు పరిశ్రమ వర్గాల్లో ఉన్నాయి. ఇక డిజిటలైజేషన్‌కు ప్రభుత్వాలు కూడా పెద్దపీట వేస్తుండటంతో ఇంటర్నెట్ ఆధారిత స్మార్ట్‌ఫోన్ల వాడకం అందరికీ అనివార్యమైపోయిందని పరిశీలకులు అంటున్నారు.

# రూ.450 బదులు 45,000 ఆదాయపు

## పన్ను శాఖ ప్రారంభించిన 'కాంప్లియెన్స్ పోర్టల్'

**న్యూఢిలీ :** ఆదాయపు పన్ను శాఖ ప్రారంభించిన 'కాంప్లియెన్స్ పోర్టల్' పలువురి పన్ను చెల్లింపుదారుల ఆదాయాన్ని తప్పుగా చూపిస్తున్నదంటూ సోషల్ మీడియాలోనూ, చార్టర్డ్ అకౌంటెంట్ల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. లావాదేవీల విలువను, చెల్లించాల్సిన అడ్వాన్సు ట్యాక్స్ విలువను పోర్టల్ ఎక్కువచేసి చూపుతున్నదని చార్టర్డ్ అకౌంటెంట్లు ఆరోపిస్తున్నారు.


కొంతమంది ట్యాక్స్‌పేయర్ల యాన్యువల్ ఇన్ఫర్మేషన్ స్టేట్‌మెంట్ (ఏఐఎస్)లో లావాదేవీ రూ.450 ఉంటే అది రూ.45,000గా కన్పిస్తున్నదన్నారు. ఒక ట్యాక్స్‌పేయర్ రూ. 4 లక్షలకు విక్రయిస్తే, దానిని రూ. 17 కోట్లకు పోర్టల్ పెంచివేసిందంటూ ఎక్స్



పోస్టుల్లో వివరించారు. ట్యాక్స్‌పేయర్ల ఆర్థిక లావాదేవీల సమాచారాన్ని అందించడంలో కాంప్లియెన్స్ పోర్టల్ ఉపయోగపడుతున్నప్పటికీ, కొన్ని పొరపాట్లను సరిచేయాల్సి ఉందని చార్టర్డ్ అకౌంటెంట్లు అన్నారు.ఐటీ శాఖ వివరణఈ ఫిర్యాదులపై ఆదాయపు పన్ను శాఖ సోమవారం ఎక్స్ పోస్టులో స్పందిస్తూ 'ట్యాక్స్‌పేయర్ల నుంచి అందిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా కొన్ని అసమానతలు గుర్తించాం. ఒక రిపోర్టింగ్ ఎంటిటీ అందించిన సెక్యూరిటీస్ మార్కెట్ డాటాలో ఈ అవకతవకలు ఉన్నాయి. అప్‌డేట్ అయిన సమాచారంతో సవరించిన మరో స్టేట్‌మెంట్‌ను ఇవ్వమంటూ ఆ సంస్థను కోరాం. ఈ మేరకు ఏఐఎస్‌లో అప్‌డేట్ అవుతుంది.

## ప్రభుత్వ పాఠశాలలకు
# ప్రయోగశాలలు మంజూరు

- ఎనిమిది స్కూళ్లలో సైన్స్ ల్యాబ్ లు ఏర్పాటు
- ల్యాబ్ ల ఏర్పాటుకు రూ. 1.8కోట్లు మంజూరు
- తన్నీరు హరీశ్ రావు



**సిద్దిపేట, మార్చి 12**

సిద్ది పేట నియోజకవర్గంలోని ఎనిమిది ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్ ల ఏర్పాటుకు రూ. 1.8 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ది పేట నియోజకవర్గంలోని 8 ప్రభుత్వ పాఠశాల లలో సైన్స్ ల్యాబ్ లు ఏర్పాటు చేస్తున్నామని, ఒక్కో ల్యాబ్ ఏర్పాటుకు రూ. 13 లక్షల 50 వేలతో ఒక తరగతి గది నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. సిద్దిపేట రూరల్ మండలంలోని పుల్లూరు జిల్లా పరిషత్ పాఠశాల, చిన్నకోడూర్ మండలం లోని విఠలాపూర్, మాచాపూర్, రామునిపట్ల జిల్లా పరిషత్ పాఠశాలలు, నంగునూర్ మండలం లోని అంక్షాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల, నారాయణరావు పేట మండలంలో గుర్రాలగొంది జిల్లా పరిషత్ పాఠశాల, సిద్ది పేట పట్టణం లో ప్రభుత్వ హైస్కూల్ నాసర్ పురా ఉర్దూ మీడియం, ప్రభుత్వ న్యూ హైస్కూల్ లలో ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. విద్యార్థులు సైన్స్ ల్యాబ్ ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అభివృద్ధి పనులు
# త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ మనుచౌదరి
- హుస్నాబాద్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన



**హుస్నాబాద్, మార్చి 12**

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలో కలెక్టర్ పర్యటించారు. ముందుగా ఎల్లమ్మ చెరువును పరిశీలించారు. ఎల్లమ్మ చెరువు విస్తీర్ణ%శీ% వివరాలను ఇరిగేషన్ డీఈ రాములు తెలియజేయగా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు ఎస్టిమేట్ చేయాలని ఇరిగేషన్ రాములు, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డీఈ విద్యాసాగర్ ను ఆదేశించారు. అనంతరం ప్రస్తుతమున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనమును, నూతనంగా నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం పరిశీలించి ఏయే కోర్సుల్లో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు, ఎంత మంది విద్యార్థులు ఉన్నారని కళాశాల ప్రిన్సిపాల్ బిక్షపతి ని అడిగి తెలుసుకున్నారు. నూతన భవనంలోకి షిఫ్ట్ కావడానికి అవసరమైన ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, తదితర చిన్నచిన్న పెండింగ్ పనులను పూర్తి చేయిస్తానన్నారు. అనంతరం మెడికల్ కాలేజ్ నిర్మాణానికి హనుమకొండ రూట్ లో గుర్తించిన ముప్పై ఎకరాల భూమిని పరిశీలించారు. కలెక్టర్ వెంట హుస్నాబాద్ తహశీల్దార్ రవీందర్, తదితరులు ఉన్నారు.



## అక్రమ నిర్మాణాలపై
# ఉక్కుపాదం

- సిద్దిపేట పట్టణంలో అక్రమ ఇండ్ల నిర్మాణాల కూల్చివేత
- ప్రభుత్వ భూములను అక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
- మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి
- 59జీవో కింద ప్రభుత్వానికి డబ్బులు చెల్లించాం : బాధితుడు సంజీవులు





**సిద్దిపేట, మార్చి 12**

అక్రమ నిర్మాణాలపై సిద్దిపేట మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపారు. ప్రభుత్వ బఫర్ జోన్ లో అక్రమంగా నిర్మించిన ఇండ్లను రెవెన్యూ అధికారులతో కలసి మంగళవారం మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి మాట్లాడుతూ సిద్దిపేట లోని గణపతి కుంట మొత్తం విస్తీర్ణం 8 ఎకరాల 13 గుంటలు కాగా కొందరు వ్యక్తులు 2 ఎకరాల30 గుంట ప్రభుత్వ ఎఫ్ టీ ఎల్ భూమిని ఆక్రమించుకోవడం జరిగిందన్నారు. సోమవారం జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో సిద్దిపేట పట్టణంలోని గణపతి కుంటలో అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ చెరువులు, కుంటలను ఆక్రమించుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గణపతి కుంటలో అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం జరిగిందని సిద్దిపేట అర్బన్ ఎమ్మార్వో సలీం తెలిపారు. మా తాతల నుంచి ఇక్కడే వ్యవసాయం చేసుకుంటున్నామని, ఇందులో నిర్మించిన ఇంటికి మున్సిపల్ అధికారులు ఇంటి నెంబర్ కూడా ఇవ్వడం జరిగిందని బాధితుడు సంజీవులు చెప్పారు. 59 జీవో కింద ప్రభుత్వానికి డబ్బులు కూడా చెల్లించినట్లు బాధితుడు తెలిపారు.

## నిర్భయంగా ఓటు హక్కు
# వినియోగించుకోవాలి

- పట్టణ సీఐలు ఉపేందర్, విద్యాసాగర్ లు - సిద్దిపేట టూ టౌన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్



**సిద్దిపేట, మార్చి 12** ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సిద్దిపేట పట్టణ టూ టౌన్ సీఐ ఉపేందర్, త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ లు అన్నారు. మంగళవారం సిద్ధిపేట టూ టౌన్ పరిధిలోని నర్సాపూర్ చౌరస్తా, లాల్ కమాన్, పారుపల్లి వీధి, పటేల్ పురా, బోయగల్లి, అంబేద్కర్ నగర్, సంజీవయ్య నగర్, కరీంనగర్ రోడ్డు, తదితర ప్రాంతాల్లో కేంద్ర సీఐఎస్ఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ లు మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీసుల తరఫున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని
# గెలిపించాలి

- బీజేపీ పట్టణ అధ్యక్షుడు కోడూరి నరేశ్
- బీజేపీ సిద్ది పేట పట్టణ కమిటీ నియామకం

**సిద్ది పేట, మార్చి 12**

అతి త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని, అందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలని పార్టీ పట్టణ అధ్యక్షుడు కోడూరి నరేశ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ సిద్దిపేట పట్టణ కమిటీని మంగళవారం నియమించారు. ఈ మేరకు బీజేపీ పట్టణ అధ్యక్షుడు కోడూరి నరేష్ ప్రకటన విడుదల చేశారు. బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులుగా గుండం లక్ష్మారెడ్డి, చెంది సత్యనారాయణ, లక్కరసు కృష్ణ, ఎల్క ఎల్లం యాదవ్, పుల్లయ్యగారి వెంకట్ గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా పిట్ల నరేష్, కెమ్మసారం సంతోష్, బొడ్డు సునీల్, అధికార ప్రతినిధిగా మేర్గు ఎల్లా గౌడ్, కార్యదర్శులుగా రాగారం శ్రీను, కాసనగొట్టు సంతోష్, గంగుల శ్రీనివాస్, గరిపల్లి సాయిబాబా, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడిగా దొంతుల సురేశ్ లను నియమించినట్టు ఆయన తెలిపారు.

# ఆధార్ ఉచిత అప్డేట్ నమోదు
## గడువు మరో 3 నెలలు పొడిగింపు

**న్యూఢిల్లీ,మార్చి12:** ఆధార్ వివరాలను ఉచితంగా అప్డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు మార్చి 14తో ముగియనుండడంతో 'భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ' కీలక నిర్ణయం తీసుకుంది. ఆధార్ ఉచిత అప్డేట్‌కు మరో మూడు నెలలు గడువు ఇస్తున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు ఉడాయ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. దీంతో జూన్ 14 వరకు ఉచితంగా ఆధార్‌లో మార్పులు చేసుకోవచ్చు. తొలుత 2023 మార్చి15 వరకు ఉన్న గడువును డిసెంబరు 14 వరకు పొడిగించింది. తర్వాత 2024 మార్చి 14 వరకు అప్డేట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. తాజాగా మరోసారి గడువు తేదీని పొడిగించింది.

# చెరువులు కుంటలను కాల్వల ద్వారా నింపాలి
## - కొండపాక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**కొండపాక,మార్చి 12**



తపస్ పల్లి రిజర్వాయర్ ను దేవాదుల పైపులైన్ ద్వారా నింపి కొండపాక మండలంలోని గ్రామాలకు కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరము ఎమ్మార్వో ఆఫీస్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఉమ్మడి మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ ఉమ్మడి మండలంలోని రైతులు ఆరుకాలం కష్టపడి వరి పంటలు వేస్తే ఆ వరి పంటకు రకరకాల రోగాలు రావడంతో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఎండల తీవ్రత పెరిగి భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో వరి పొలాలకు నీరు అందకపోవడంతో రైతులు అన్నమోరామచంద్రా అంటూ బాధలు చెప్పుకోలేక బిక్కటిల్లి పోతున్నారని అన్నారు. తపస్పల్లి రిజర్వాయర్లో నీరు నింపకుండా కనీస బాధ్యత వహించడం లేదని మండిపడ్డారు. ప్రాజెక్టుల ద్వారా రైతులకు ఎంతో ఉపయోగమని ప్రభుత్వాలు ఆర్భాటంగా ప్రాజెక్టులపై అనేక ఖర్చులు పెడుతున్న వాటిని నింపడంలో నిర్లక్ష్యము ఉందన్నారు. రైతులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి తపస్పల్లి రిజర్వాయర్ ద్వారా కొండపాక మండలంలోని అన్ని చెరువులు కుంటలు నింపాలని అన్నారు. కాలువలు లేని గ్రామాలకు కాలువలు నిర్మాణం చేపట్టి చెరువుకుంటలు నింపి రైతులను ఆదుకోవాలని,వెలికట్ట, అంకిరెడ్డిపల్లి,బంధారం, ధర్గా,దుద్దెడ,విశ్వనాథ్ పల్లి-రవీంద్ర నగర్,గ్రామాలకు కాల్వలు తీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొమురవెల్లి కనకయ్య,తాటోజు రవీంద్ర చారి,జె.ప్రభాకర్, రైతు సంఘం మండల కార్యదర్శి ముడోజు కనకాచారీ నాయకులు మిసా అయిలయ్య,కొమురయ్య, గడ్డిమీది అయిలయ్య,నర్సయ్య, రాజు,తదితరులు పాల్గొన్నారు.



# పది రోజుల్లో క్రికెట్ పండుగ..

# పంత్, ఆ ఇద్దరిపై బీసీసీఐ కీలక అప్‌డేట్

మరో పదిరోజుల్లో క్రికెట్ పండుగ.. ఐపీఎల్ 17వ సీజన్ షురూ కానుంది. మండుటెండ్లలో అభిమానులకు వినోదాన్ని పంచే ఈ మెగాటోర్నీకి ముందు భారత క్రికెట్ బోర్డు కీలక ప్రకటన చేసింది. స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ పునరామనంపై నెలకొన్న పలు సందేహాలకు తెరదించింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్(%ఖూూ% 2024)లో పంత్ వికెట్ కీపర్, బ్యాటర్‌గా ఆడేందుకు అనుమతించింది. అంతేకాదు స్టార్ పేసర్లు మమ్మద్ షమీ, ప్రసిధ్ కృష్ణలు సీజన్ మొత్తానికి దూరం అయ్యారని బీసీసీఐ వెల్లడించింది.

ఐపీఎల్‌లో కీలక ఆటగాళ్లు ఆడడంపై మంగళవారం బీసీసీఐ ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టింది. '2022 డిసెంబర్ 30వ తేదీన ఘోరమైన కారు ప్రమాదం. 14 నెలల రిహాబిలిటేషన్, కష్టమైన వ్యాయామాల అనంతరం ఐపీఎల్ 17వ సీజన్‌లో పంత్ వికెట్ కీపర్, బ్యాటర్‌గా ఆడనున్నాడు. పేసర్లు షమీ, ప్రసిధ్‌లు టోర్నీలో బరిలోకి దిగడం లేదు' అని రాసుకొచ్చింది.షమీ, ప్రసిధ్ కృష్ణపంత్‌కు బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ వైద్య బృందం ఈ డాషింగ్ బ్యాటర్‌కు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇచ్చింది. దాంతో, 17వ సీజన్‌తో ఐపీఎల్‌లో రీ-ఎంట్రీ ఇవ్వనున్నాడు. కానీ, కేవలం బ్యాటర్‌గానే ఆడుతాడనే సందేహాలు నెలకొన్నాయి. కానీ, బీసీసీఐ తాజా ప్రకటనతో ఢిల్లీ క్యాపిటల్స్‌యాజమాన్యం, అభిమానులు సంబురాల్లో మునిగిపోయారు.ఇక.. ఈ మధ్యే లండన్‌లో సర్జరీ చేయించుకున్న షమీ ఎన్‌సీఏలో పునరావాసం పొందుతున్నాడు. మరోవైపు ప్రసిధ్ కృష్ణ పూర్తి స్థాయిలో కోలుకోలేదు. రెండేండ్ల క్రితం కారు యాక్సిడెంట్‌లో మృత్యుంజయుడిలా బయటపడిన పంత్ ముంబైలో మోకాలి సర్జరీ చేయించుకున్నాడు. అనంతరం ఎన్‌సీఏలో 14 నెలలు రీహాబిలిటేషన్‌లో ఉన్నాడు.అక్కడ నిపుణుల పర్యవేక్షణలో కష్టమైన వ్యాయామాలు చేసి



ఫిట్‌నెస్ సాధించాడు. ఈ మధ్యే పంత్ నెట్స్‌లో బ్యాటింగ్, వికెట్ కీపింగ్ ప్రాక్టీస్ చేస్తూ పునరాగమనానికి సిద్ధమని చెప్పకనే చెప్పాడు. మార్చి 22న చెన్నైలో ఆరంభం కానుంది. పంత్ కెప్టెన్సీలోని ఢిల్లీ జట్టు మార్చి 23న పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది.

# ధోనీ వారసుడు ఎవరు?..

## సీఎస్కే సమాధానమిదే..!

ఐపీఎల్‌లో తిరుగులేని చెన్నై సూపర్ కింగ్స్ 17వ సీజన్‌లో డిఫెండింగ్ చాంపియన్‌గా అడుగు పెట్టనుంది. ఆ జట్టుకు ఐదు ట్రోఫీలు అందించిన మహేంద్ర సింగ్ ధోనీ బహుశా ఇదే ఆఖరి సీజన్ కావొచ్చు. దాంతో, 'చెన్నై భావి కెప్టెన్ ఎవరు?' అనే చర్చ అభిమానుల్లో మొదలైంది. ఒక రోజు క్రిత సీఎస్కే మాజీ ఆటగాడు అంబటి రాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'రోహిత్ శర్మను ఎల్లో జెర్సీలో చూడాలని ఉంద'ని అతడు అన్నాడు. దాంతో, 'ధోనీ వారసుడు ఎవరు?' అనే ప్రశ్నకు ఫుల్‌స్టాప్ పెట్టాలని సీఎస్కే నిర్ణయించుకుంది.

తాజాగా చెన్నై ఫ్రాంచైజీ సీఈఓ కాశీ విశ్వనాథన్ ఒక యూట్యూబ్ షోలో మాట్లాడుతూ.. 'ధోనీ తర్వాత కెప్టెన్ ఎవరు? అనే విషయమై చర్చిస్తున్నాం. అయితే.. చెన్నై భావి సారథి ఎవరు? అనే విషయమై మా యజమాని ఎన్ శ్రీనివాసన్ ఒక మేసెజ్ ఇచ్చాడు' అని వెల్లడించాడు.ధోనీ, శ్రీనివాసన్'అవును.. సీఎస్కే కొత్త కెప్టెన్ గురించి అంతర్గత చర్చలు జరుగుతున్నాయి. ఈ సమయంలో మా ఓనర్ శ్రీనివాసన్ స్పష్టంగా



ఒకటే చెప్పాడు. సకెప్టన్, వైస్ కెప్టెన్ ఎవరు? అనే విషయాలు మాట్లాడొద్దు. ఆ అంశాన్ని కెప్టెన్, కోచ్‌లకు వదిలేద్దాం. వాళ్లు నిర్ణయం తీసుకొని నాకు చెప్తారు. ఆ మెసేజ్‌ను నేను మీ అందరికీ వెల్లడిస్తాను. అప్పటివరకూ అందరం మౌనంగా ఉందాం' అని శ్రీనివాసన్ అన్నారని విశ్వనాథన్ చెప్పు కొచ్చాడు.జడేజాకు చాన్స్ ఉందా..?ధోనీ తర్వాత చెన్నై జట్టులో అనుభవజ్ఞుడు ఎవరంటే అది రవీంద్ర జడేజానే. ఆల్‌రౌండర్‌గా చెన్నై విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న జడ్డూ.. నిరుడు ఫైనల్లో ఖతర్నాక్ ఇన్నింగ్స్‌తో జట్టుకు ఐదో ట్రోఫీ అందించాడు. దాంతో, సీఎక్కే భావి కెప్టెన్‌గా అతడే సరైనోడు అని కొందరు అంటున్నారు. కానీ, 2022లో జడేజా సారథిగా విఫలమయ్యాడు. దాంతో, మేనేజ్‌మెంట్ మళ్లీ ధోనీకే పగ్గాలు అప్పగించింది.రేసులో గైక్వాడ్ అయితే.. 17వ సీజన్‌తో మహీ భాయ్ రిటైర్మెంట్ ప్రకటించే చాన్స్ ఉంది. మరి సారథిగా జడేజాకు అవకాశం దక్కేనా? లేదంటే కుర్రాడు రుతురాజ్ గైక్వాడ్‌కు కెప్టెన్సీ ఇస్తారా? అని అభిమానులు జోరుగా చర్చించు కుంటున్నారు. ఏదిఏమైనా 2024 ఎడిషన్ తర్వాతే సీఎస్కే యాజమాన్యం కొత్త కెప్టెన్ పేరు ప్రకటిస్తారని సమాచారం. ఐపీఎల్ 17వ సీజన్‌లో ధోనీ సేన టైటిల్ ఫేవరెట్‌గా అడుగుపెట్టనుంది. మార్చి 22న జరిగే తొలి పోరులో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో సీఎస్కే తలపడనుంది.

# ఓటమి బాధ ఎవరికైనా ఒకటేగా..

## వలవలా ఏడ్చిన ఫుట్‌బాల్ దిగ్గజం

ఆటలో గెలుపు ఓటములు సహజమే. కానీ, ఆటగాళ్లు మాత్రం ఓటమిని తట్టుకోలేరు. అవును.. ఎన్నో మ్యాచులు గెలిచిన ఆటగాడిగ్గైనా.. సాధారణ ప్లేయర్‌నైనా ఓటమి ఎంతో కుంగదీస్తుంది. ఆ బాధలో కంటతడి పెట్టేలా చేస్తుంది. తాజాగా ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో సైతం వలవలా ఏడ్చాడు. క్వార్టర్ ఫైనల్లో అల్ నస్ర జట్టు ఓటమిని అతడు తట్టుకోలే కపోయాడు.జట్టును గెలిపించలేకపోయాననే బాధతో ఈ స్టార్ ఫుట్‌బాలర్ మైదానంలోనే చిన్నపిల్లాడిలా ఏడ్చేశాడు. ఏఎఫ్‌సీ చాంపియన్స్ లీగ్ క్వార్టర్ ఫైనల్లో రొనాల్డో సారథ్యంలోని అల్ నస్రీ జట్టు అల్ ఐన్ టీమ్‌తో తలపడింది. ఆ మ్యాచ్‌లో రొనాల్డో చివరి నిమిషంలో పెనాల్టీని గోల్‌గా మలిచాడు.అయితే.. మిగతా వాళ్లు విఫలమవ్వడంతో అల్ నస్రీ జట్టు 3-1తో ఓటమి పాలైంది. అంతే.. రొనాల్డో గుండు ముక్కలైంది. ఆ బాధతో అతడికి కన్నీళ్లు ఆగలేదు.


అల్ నస్రీ క్లబ్‌కు ఎన్నో విజయాలు అందించిన ఈ స్టార్ ఆటగాడు ఏడ్వడం చూసి అభిమానులు సైతం కంటతడి పెట్టుకున్నారు.ఫిఫా వరల్డ్ కప్ 2022 తర్వాత రొనాల్డో సౌదీ అరేబియాకు చెందిన అల్ నస్రీతో ఒప్పందం చేసుకున్నాడు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది అభిమనగణం ఉన్న ఈ స్టార్ ఆటగాడికి, సౌదీ క్లబ్ మధ్య రూ.4,400 కోట్లు భారీ డీల్ కుదిరింది. తనపై కోట్లు కుమ్మరించిన క్లబ్‌కు రొనాల్డో విజయాల్ని బహుమతిగా ఇచ్చాడు. అతడి కెప్టెన్సీతో అల్ నస్రీ జట్టు సౌదీ ప్రో లీగ్‌లో విజేతగా అవతరించింది.



# కమిన్స్‌కు నో చాన్స్..

# వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా కెప్టెన్ అతడే!

భారత గడ్డపై వన్డే వరల్డ్ కప్ తన్నుకుపోయిన ఆస్ట్రేలియా మరో ఐసీసీ ట్రోఫీ కోసం సిద్ధమవుతుంది. జూన్‌లో జరుగబోయే పొట్టి వరల్డ్ కప్ ఆసీస్ ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. అయితే.. ఈ మెగా టోర్నీకి కెప్టెన్‌గా ఉండేందుకు ప్యాట్ కమిన్స్ నిరాకరించాడట. దాంతో, టీ20 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాకు ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ సారథ్యం వహించే చాన్స్ ఉంది.అరోన్ ఫించ్ రిటైర్మెంట్ తర్వాత టీ20 సారథిగా మార్ష్ మెప్పించాడు. గత కొంత కాలంగా అతడు నిలకడగా



రాణిస్తున్నాడు. దాంతో, ఆ జట్టు హెడ్‌కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ సైతం మార్ష్‌కు మద్దతు పలికాడు. న్యూజిలాండ్‌పై టెస్టు సిరీస్ విజయం అనంతరం కమిన్స్ మాట్లాడుతూ.. కెప్టెన్సీ బరువు లేకుండా తాను టీ20లను ఎంజాయ్ చేయాలని అనుకుంటున్నట్టు చెప్పాడు. దాంతో, ఆసీస్ సెలెక్టర్లు, హెడ్ కోచ్‌లు మార్ష్ వైపు మొగ్గు చూపుతున్నారు.'టీ20 వరల్డ్ కప్‌లో కెప్టెన్‌గా అందరి చాయిస్ మార్ష్. అతడు టీ20 జట్టును అద్భుతంగా నడిపిస్తున్నాడు' అని మెక్ డొనాల్డ్ వెల్లడించాడు.

## పరుగుల వీరుడికి ఐసీసీ అవార్డు.. ఇది ఆరంభమేనా..?




భారత యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ మరో ఘనత సాధించాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో ఇరగదీసిన ఈ చిచ్చరపిడుగు ఫిబ్రవరి నెలకు గానూ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డు అందుకున్నాడు. మహిళల విభాగంలో ఆస్ట్రేలియా క్రికెటర్ అనాబెల్ సథర్‌లాండ్ విజేతగా నిలిచింది. దక్షిణాఫ్రికాతో జరిగిన ఏకైక టెస్టులో సథర్‌లాండ్ డబుల్ సెంచరీతో చెలరేగింది. దాంతో, ఆమె యూఏఈ క్రికెటర్లను దాటేసి అవార్డు అందుకుంది.ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో 22 ఏండ్ల యశస్వీ పరుగుల వరద పారించాడు. రెండు డబుల్ సెంచరీలతో ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ అయ్యాడు. ఓటింగ్‌లో కేన్ విలియమ్సన్, శ్రీలంక ఓపెనర్ పథుమ్ నిస్సంకలను వెనక్కి నెట్టి మరీ యశస్వీ విజేతగా అవతరించాడు.'ఐసీసీ అవార్డు వచ్చినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. భవిష్యత్తులో ఈ అవార్డులు మరిన్ని సాధిస్తా. ఇంగ్లండ్ సిరీస్‌ను నేను ఎంతో ఆస్వాదించా. ఆ ఐదు టెస్టుల సిరీస్ నా కెరీర్‌లో ఎంతో ఉత్తమమైనది. నేను నా స్టయిల్లోనే ఆడాను. మేము 4-1తో సిరీస్ గెలిచాం. జట్టు సభ్యులతో పాటు ఆ విజయాన్ని ఎంతో ఎంజాయ్ చేశాను' అని యశస్వీ వెల్లడించాడు.రెండో భారత క్రికెటర్‌యశస్వీ ఈ మధ్యే టెస్టుల్లో 1,000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. తద్వారా చిన్న తక్కువ వయసులోనే ఈ మైలురాయికి చేరిన రెండో భారత క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పాడు. ఈ చిచ్చరపిడుగు 16 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించగా.. మాజీ ఆటగాడు వినోద్ కాంబ్లీ14 ఇన్నింగ్స్‌ల్లోనే వెయ్యి రన్స్ కొట్టాడు. నయా వాల్‌గా పేరొందిన ఛతేశ్వర్ పూజారా 18 ఇన్నింగ్స్‌ల్లో వెయ్యి పరుగులతో మూడో స్థానానికి పడిపోయాడు.

## ముషీర్ సెంచరీ.. శతకానికి చేరువైన అయ్యర్.. విదర్భ ఆశలు ఆవిరైనట్టేనా..?




వాంఖడే స్టేడియంలో జరుగుతున్న రంజీ ఫైనల్లో ముంబై భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. విదర్భ బౌలర్లను ఉతికారేస్తూ కుర్రాడు ముషీర్ ఖాన్(116 నాటౌట్) సెంచరీతో కదం తొక్కగా.. తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైన శ్రేయస్ అయ్యర్ (86 నాటౌట్) అర్ధ శతకంతో రాణించాడు. దాంతో ముంబై జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 310 పరుగులు చేసింది. ప్రస్తుతం అంజిక్యా రహానే సేన 429 పరుగుల ఆధిక్యంలో ఉంది. దాంతో, ట్రోఫీపై కన్నేసిన విదర్భ ఆశలు ఆవిరైనట్టే అనిపిస్తోంది.తొలి ఇన్నింగ్స్‌లో ఆల్‌రౌండర్ శార్దుల్ ఠాకూర్(75) హాఫ్ సెంచరీతో ముంబై పరువు కాపాడాడు. అనంతరం ధవల్ కులకర్ణి, శామ్స్ ములానీ విజృంభణతో విదర్భ జట్టు 105 పరుగులకే ఆలౌటయ్యింది. దాంతో, ముంబైకి తొలి ఇన్నింగ్స్‌లో 119 పరుగుల ఆధిక్యం లభించింది.అనంతరం రెండో ఆరంభించిన ముంబైకి ఓపెనర్లు పృథ్వీ షా(11), భూపేన్ లల్వానీ(18) శుభారంభమిచ్చారు. వీళ్లిద్దరూ స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగినా అండర్-19 హీరో ముషీర్ ఖాన్, కెప్టెన్ రహానే(73)లు విదర్భ బౌలర్లను విసిగిస్తూ క్రీజులో పాతుకపోయారు. బౌండరీలు కాకుండా సింగిల్స్, డబుల్స్ తీస్తూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. మూడో రోజు రహానే ఔటయ్యాక వచ్చిన అయ్యర్ పట్టుదలగా ఆడాడు. హాఫ్ సెంచరీతో ఫామ్ చాటుకొని ముంబైని పటిష్ట స్థితిలో నిలిపాడు.

## ముంబైకి పెద్ద షాక్.. 'మిస్టర్ 360' మెరుపులు చూడలేమా..?



ఐపీఎల్ సీజన్ వస్తుందంటే చాలు ఈసారి దంచికొట్టేది ఎవరు? అత్యధిక వికెట్ల వీరుడు అతడేనా? వంటి చర్చలు జోరందుకుంటాయి. ఇక చిచ్చరపిడుగుల విషయానికొస్తే ముంబై ఇండియన్స్ చిచ్చరపిడుగు సూర్యకుమార్ యాదవ్ పేరు అందరికీ గుర్తుకొస్తుంది. అయితే.. మిస్టర్ 360గా పేరొందిన సూర్య 17 సీజన్‌లో కొన్ని మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. అతడు ముంబై తొలి రెండు మ్యాచ్‌లు ఆడడంపై ఇంకా స్పష్టత రాలేదు.ఎందుకంటే.. సర్జరీ నుంచి సూర్య పూర్తి స్థాయిలో కోలుకోలేదు. దాంతో, అతడికి నేషనల్ క్రికెట్ అకాడమీ నుంచి ఇంకా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ రాలేదు. ఈ ఏడాది దక్షిణాఫ్రికా పర్యటనలో గాయపడిన సూర్య లండన్‌లో సర్జరీ చేయించుకున్నాడు. ప్రస్తుతం బెంగళూరులోని ఎన్‌సీఏలో ఈ స్టార్ ఆటగాడు పునరావాసం పొందుతున్నాడు. అయితే అతడు ఇంకా ఫిట్‌నెస్ సాధించలేదు. టోర్నీ ఆరంభానికి మరో 10 రోజులు మాత్రమే ఉంది. ఆలోపు ఎన్‌సీఏ స్పోర్ట్స్ సైన్స్, మెడికల్ టీమ్ సూర్యకు క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇచ్చే చాన్స్ ఉంది.నిరుడు సీజన్‌లో సూర్య ఓ రేంజ్‌లో ఆడాడు. 16 ఇన్నింగ్స్‌ల్లో 181.13 స్ట్రయిక్ రేటుతో 605 రన్స్ కొట్టాడు. ఆ ఎడిషన్‌లో సూర్య ముంబై జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. దాంతో, 17వ సీజన్‌లోనూ ముంబై అతడిపై భారీ ఆశలే పెట్టుకుంది. 2024 ఎడిషన్ మార్చి 22న చెన్నైలో ఆరంభం కానుంది. కొత్త కెప్టెన్ హార్దిక్ పాండ్యా సారథ్యంలోని ముంబై జట్టు మార్చి 25న గుజరాత్ టైటాన్స్‌తో, మార్చి 27న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది.

## హాల్ ఆఫ్ ఫేమ్ క్లాస్‌లో 'బాక్సింగ్ గ్రేట్'.. మరణం తర్వాత దక్కిన గౌరవం





బాక్సింగ్ దిగ్గజాల్లో ఒకడైన దివంగత మహమ్మద్ అలీ అరుదైన గౌరవం దక్కింది. గొప్ప బాక్సర్‌గా పేరొందిన అలీకి 'హాల్ ఆఫ్ ఫేమ్ క్లాస్ 2024 చోటు కల్పించనుంది. మరణం తర్వాత అతడికి ఈ గౌరవం దక్కింది. ఏప్రిల్ 5న జరిగే కార్యక్రమంలో డబ్ల్యూడబ్ల్యూఈ అలీ పేరును ఈ ఏడాది హాల్ ఆఫ్ ఫేమ్ క్లాస్‌లో చేర్చనుంది. ఫిలడెల్ఫియాలో జరుగనున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో అతడి భార్య లొన్నే అలీ పాల్గొననుంది.మొత్తంగా ఈ ఘనత సాధించిన ఐదో అమెరికా బాక్సర్‌గా అలీ పేరు చరిత్రపుటల్లో నిలిచిపోనుంది. అలీ కంటేముందు పాల్ హేమన్ బుల్ నకానోలు, మైక్ రోటుండా, బారీ వింధామ్‌లు డబ్ల్యూడబ్ల్యూఈ హాల్ ఆఫ్ ఫేమ్ క్లాస్‌లో చోటు దక్కించుకున్నారు.అలీ అమెరికాకు చెందిన ప్రొఫెషనల్ బాక్సర్. అతడు 1976లో ఒక ఎగ్జిబిషన్ మ్యాచ్‌లోఅంటోనియో ఇనోకితో తలపడ్డాడు.

# షారుక్ ఖాన్‌కు పాదాభివందనం చేసిన స్టార్ దర్శకుడు అట్లీ..

చేసింది తక్కువ సినిమాలే అయినా స్టార్ డైరెక్టర్‌ల లిస్ట్‌లోకి చేరిపోయాడు అట్లీ . మరీ ముఖ్యంగా జవాన్‌తో పాన్ ఇండియా రేంజ్‌లో క్రేజ్ తెచ్చుకున్నాడు. బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ హీరోగా అట్లీ దర్శకత్వంలో వచ్చిన జవాన్ చిత్రం ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. బాక్సాఫీసు వద్ద కలెక్షన్ల వర్షం కురిపించడమే కాకుండా పలు అవార్డులను సైతం సొంతం చేసుకుంది. తాజాగా ఈ చిత్రం జీ సినీ అవార్డుల్లో కూడా సత్తా చాటింది. ఇటీవలే జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జవాన్ సినిమాకు ఉత్తమ దర్శకుడిగా అట్లీ అవార్డు అందుకున్నారు.మార్చి 10వ తేదీన ముంబై వేదికగా జరిగిన ఈ వేడుకలో ఓ ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. అవార్డు ప్రకటించగానే పక్కనే ఉన్న షారుక్‌కు అట్లీ పాదాభివందనం చేశారు దీంతో అక్కడున్న వారంతా ఒక్కసారిగా పైకి లేచి చప్పట్లు కొట్టారు. అనంతరం స్టేజిపైకి వెళ్లి అట్లీ అవార్డు అందుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు అట్లీపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇక ఇదే వేడుకలో ఉత్తమ నటుడిగా షారుక్ కూడా అవార్డు అందుకున్నారు.





# సర్వ సన్నాహాల్లో శౌర్యాంగ పర్వం

బాక్సాఫీస్ వద్ద 'సలార్' సృష్టించిన వేడి ఇంకా చల్లారలేదు. గత ఏడాది విడుదలైన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 715కోట్ల రూపాయల గ్రాస్‌ని వసూలు చేసి ప్రభాస్ స్టామినాను మరోసారి రుజువు చేసింది. ఈ సినిమా చివర్లో సెకండ్ పార్ట్ 'శౌర్యాంగపర్వం' పేరుతో రాబోతున్నదని దర్శకుడు ప్రశాంత్‌నీల్ తెలియజేశారు. ప్రస్తుతమైతే ప్రభాస్ 'కల్కి 2898' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. మరోవైపు మారుతీ దర్శకత్వంలో 'రాజాసాబ్' సినిమా కూడా చేస్తున్నారు. మరి 'శౌర్యాంగపర్వం' ఎప్పుడు? అనేది అభిమానులను వెంటాడుతున్న ప్రశ్న.

'సలార్'లో కీలక పాత్రలు పోషించిన నటులు పృథ్వీరాజ్ సుకుమారన్, బాబీ సింహా విడివిడిగా ఆ ప్రశ్నకు సమాధానాలు ఇచ్చేశారు. 'సలార్' రెండో భాగం షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందని చాలా మంది అడుగుతున్నారు. నాకూ ఆతృతగానే వుంది. త్వరలోనే రెండో భాగం షూటింగ్ మొదలుకానుంది. దానికి సంబంధించిన ఏర్పాట్లను ప్రశాంత్‌నీల్ దాదాపు పూర్తి చేశారు' అని పృథ్వీరాజ్ చెప్పారు. అలాగే, నటుడు బాబీసింహా కూడా ఓ ఇంటర్వ్యూలో 'శౌర్యాంగపర్వం'పై అప్‌డేట్ ఇచ్చేశారు. వచ్చే నెలలో షూటింగ్ ప్రారంభమవ్వనున్నట్టు ఆయన తెలిపారు. వచ్చే ఏడాది సినిమా విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నట్టు ఈ ఇంటర్వ్యూలో బాబీ సింహా చెప్పారు. ప్రభాస్ అభిమానులకు ఇది నిజంగా శుభవార్తే అనాలి.



## గామి మాలో ఆత్మవిశ్వాసం నింపింది



'మాలాంటి కొత్తవాళ్లకు సినిమా తీయడమే పెద్ద విషయం. అలాంటిది మేం తీసిన సినిమా విడుదల అవ్వడం, అది ప్రజాదరణ పొందటం.. నమ్మలేకపోతున్నాం. నిజంగా మాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిన సినిమా ఇది'. అన్నారు నిర్మాత కార్తీక్ శబరీశ్. ఆయన నిర్మించిన అడ్వంచరస్ థ్రిల్లర్ 'గామి'. విశ్వక్‌సేన్ కథానాయకుడిగా విద్యాధర్ కాగిత ఈ చిత్రాన్ని తెరకెక్కి ంచారు. చాందినీ చౌదరి కథానాయిక. ఇటీవల విడుదలైన ఈ చిత్రం ఘన విజయం సాధిం చిందని, విమర్శకుల ప్రశంసలందుకుంటున్నదని నిర్మాత ఆనం దం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన ఇంకా మాట్లాడుతూ ' షార్ట్ ఫిల్మ్ తీసేవాళ్లందరం ఒకచోట చేరి తీసిన సినిమా 'మను'. ఓ విధంగా 'గామి'కి కూడా అదే స్ఫూర్తి. దర్శకుడు విద్యాధర్‌కి వీఎఫ్ఎక్స్‌లో మంచి పట్టు ఉంది. వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్సే ఇందులో 70శాతం ఉంటాయి. చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. కానీ బడ్జెట్‌లో క్వాలిటీ గ్రాఫిక్స్‌ని తీసుకు రాగలిగాడు విద్యాధర్. విశ్వక్ మార్కెట్ పెరిగాక బడ్జెట్‌ని పెంచాం. అతని సినిమాలు వరుసగా విజయాలు సాధించడం కూడా మాలో ధైర్యాన్ని నింపింది. వి సెల్యులాయిడ్ వారు చేరాక మేం సేఫ్ అనే ఫీలింగ్ వచ్చింది. అందుకే రాజీ పడకుండా సినిమా తీశాం. చూసిన వారంతా సినిమా బావుందని మెచ్చుకుంటుంటే సంతృప్తిగా ఉంది' అంటూ ఆనందం వ్యక్తం చేశారు నిర్మాత కార్తీక్ శబరీశ్.

# సత్యం చిత్ర దర్శకుడు సూర్యకిరణ్ కన్నుమూత


సుమంత్ హీరోగా రూపొందిన సూపర్‌హిట్ చిత్రం 'సత్యం'తో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న సూర్యకిరణ్ (48) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా ఆనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం చెన్నయ్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. సూర్యకిరణ్ స్వస్థలం కేరళ లోని తిరువనంతపురం. సూర్యకిరణ్ సోదరి సుజిత ప్రస్తుతం బిజీ నటి. కథానాయిక కల్యాణిని సూర్యకిరణ్ ప్రేమవివాహం చేసుకున్నారు. కొన్నేళ్ల తర్వాత వ్యక్తిగత కారణాల వల్ల వారిద్దరూ



విడిపోయారు. ఇక సూర్యకిరణ్ విషయానికొస్తే.. అతను బాల్యం నుంచి నటిస్తూనే ఉన్నారు.లచిరంజీవి నటించిన పలు చిత్రాల్లో బాలనటుడిగా కనిపించారు. ఆ తర్వాత అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించిన 'సత్యం' చిత్రం ద్వారా దర్శకుడిగా పరిచ యమయ్యారు. తొలి సినిమానే బ్లాక్‌బాస్టర్ కావడంతో సూర్య కిరణ్‌కి అవకాశాలు పోటెత్తాయి. ఆ తర్వాత ఆయన తీసిన ధన 51, బ్రహ్మాస్త్రం, రాజుభాయ్, చాప్టర్ 6 చిత్రాలు ప్రజాదరణకు నోచుకోలేదు.

# ఓపెన్ హైమర్‌కు అవార్డుల పంట

అణుబాంబు సృష్టికర్తగా ప్రఖ్యాతిగాంచిన భౌతిక శాస్త్రవేత్త జూలియస్ రాబర్ట్ ఓపెన్ హైమర్ జీవితకథ ఆధారంగా ప్రముఖ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన బయోపిక్ 'ఓపెన్ హైమర్' చిత్రం ఈ ఏడాది ఆస్కార్ వేడుకల్లో ఏడు అవార్డులను గెలుపొంది అగ్ర భాగాన నిలిచింది. ఉత్తమ చిత్రంతో పాటు ఉత్తమ దర్శకుడు పురస్కారాలను ఈ సినిమా దక్కించుకుంది. సృజనాత్మక దర్శకుడిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్న క్రిస్టోఫర్ నోలన్ తొలిసారి ఆస్కార్ అవార్డును గెలుచుకోవడం విశేషం. 'పూర్ థింగ్స్' చిత్రం కూడా నాలుగు విభాగాల్లో అవార్డులను కైవసం చేసుకుంది. 96వ ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం ఆదివారం లాస్‌ఏంజెల్స్ డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగింది. హాస్య నటుడు జిమ్మీ కిమ్మెల్ ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. గత ఏడాది 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంలోని 'నాటు నాటు' పాట ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ గెలుచుకొని కోట్లాది భారతీయుల కలను నిజం చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది అవార్డుల్లో భారతీయ సినిమాలకు నిరాశే ఎదురైంది.తొలి ఆస్కార్ అందుకున్న క్రిస్టోఫర్ నోలన క్రిస్టోఫర్ నోలన్ పేరు చెప్పగానే ఇన్సోమ్నియా, ది డార్క్ నైట్ , బ్యాట్‌మెన్ బిగిన్స్, టెనెట్, మెమెంటో, ఇన్‌సెప్షన్, ఇంటర్‌స్టెల్లార్, డన్‌కిర్క్ వంటి పాపులర్ సినిమాలు గుర్తుకొస్తాయి. ఆయన సినిమాలకు ప్రపంచవ్యాప్తంగా అభిమానులున్నారు. సుదీర్ఘ కెరీర్‌లో సంచలన చిత్రాల్ని అందించిన ఆయన 'ఓపెన్ హైమర్' చిత్రంతో తొలిసారి ఆస్కార్ అవార్డును గెలుచుకోవడం విశేషం. క్రిస్టోఫర్ నోలన్ దర్శకత్వం వహించిన ది డార్క్ నైట్, ఇన్‌సెప్షన్, ఇంటర్ స్టెల్లార్, డన్‌కిర్క్, టెనెట్ చిత్రాలు వివిధ విభాగాల్లో ఆస్కార్ అవార్డులను అందుకున్నాయి. అయితే ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు కేటగిరిల్లో మాత్రం 'ఓపెన్ హైమర్' చిత్రంతోనే తొలిసారి ఆస్కార్ పురస్కారాలను గెలిచారాయన. 'ఓపెన్ హైమర్' చిత్రం 13 విభాగాల్లో నామినేషన్స్‌కు ఎంపిక కాగా 7 అవార్డులతో సత్తా చాటింది. క్రిస్టోఫర్ నోలన్ తీసిన తొలి బయోపిక్ 'ఓపెన్ హైమర్' కావడం విశేషం. 'ఫాదర్ ఆఫ్ ఆటమ్ బాంబ్' కథఅణుబాంబు పితామహుడిగా అభివర్ణించే ఓపెన్ హైమర్ సంఘర్షణాత్మక జీవితానికి దృశ్యరూపమే 'ఓపెన్



హైమర్'. రెండో ప్రపంచ యుద్ధం జరుగుతున్న సమయంలో (1945) అమెరికా ప్రభుత్వం అణుబాంబు పరీక్షకు సిద్ధమవుతుంది. 'మాన్‌హాటన్' పేరుతో ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తుంది. న్యూక్లియర్ ఫిజిక్స్‌లో నిష్ణాతుడైన ఓపెన్ హైమర్‌కు (కిలియాన్ మర్ఫీ) ఆ ప్రాజెక్ట్ బాధ్యతను అప్పగిస్తుంది. ఈ క్రమంలో ఓపెన్ హైమర్ ఎదుర్కొనే సవాళ్లు, జపాన్‌లోని హిరోషిమా–నాగసాకిపై అణుదాడి అనంతరం ఓపెన్ హైమర్‌లో చెలరేగిన మానసిక సంఘర్షణ, అతనిలో కలిగిన పరివర్తన అనే అంశాలతో ఉద్వేగభరితంగా కథ నడుస్తుంది. 'ఓపెన్ హైమర్' ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకత్వం విభాగాలతో పాటు ఉత్తమ సహాయనటుడు, బెస్ట్ ఒరిజినల్ స్కోర్, బెస్ట్ సినిమాటోగ్రఫీ, బెస్ట్ ఫిల్మ్ ఎడిటింగ్ విభాగాల్లో ఆస్కార్ పురస్కారాలను కైవసం చేసుకుంది.'ఓపెన్ హైమర్'లో భగవద్గీత వివాదంగత ఏడాది జూలైలో 'ఓపెన్ హైమర్' చిత్రం భారతదేశంలో విడుదలైంది. అయితే ఈ సినిమాలోని ఓ శృంగార సన్నివేశంలో భగవద్గీత శ్లోకాన్ని చదివి వినిపించడంతో సినిమాపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. హిందువుల మనోభావాలను కించ పరిచారంటూ పలు సంఘాలు నిరసన వ్యక్తం చేశాయి. అయితే సినిమాలోని ఆ సన్నివేశంపై సెన్సార్ బోర్డ్ సైతం ఎలాంటి అభ్యంతరాలను వ్యక్తం చేయలేదు. ఇదిలా వుంటే ఓపెన్ హైమర్ జీవితంలో భగవద్గీతకు ఎంతో ప్రాముఖ్యత అర్థమవుతుంది.

# తెలంగాణ నేపథ్యంలో మరిన్ని సినిమాలు రావాలి



"షరతులు వర్తిస్తాయి' పోస్టర్స్, సాంగ్స్ చూపించారు. కంటెంట్ ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. కరీంనగర్ నేపథ్యంగా సినిమా చేయడం సంతోషకరం. తెలంగాణ నేపథ్యంతో మరిన్ని సినిమాలు రావాలని ఆశిస్తున్నా. 'తురుమై వచ్చేయ్..' అనే పాటను విడుదల చేశాను. పాట వినగానే నచ్చేలా ఉంది. ఈ చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. చైతన్యరావు, భూమిశెట్టి జంటగా నటించిన చిత్రం 'షరతులు వర్తిస్తాయి'. కుమారస్వామి(అక్షర) దర్శకత్వంలో నాగార్జున సామల, శ్రీష్‌కుమార్ గుండా, డా క్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ నెల 15న సినిమా విడుదల కానుంది.ఈ నేపథ్యంలో ఈ సినిమాకు చెందిన 'తురుమై వచ్చేయ్..' అనే పాటను కేటీఆర్ చేతుల మీదుగా విడుదల చేశారు. పసునూరి రవీందర్ రాసిన ఈ గీతానికి అరుణ్ చిలువేరు స్వరపరచగా, ఎంఎల్‌ఆర్ కార్తికేయన్ ఆలపించారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఎప్పుడూ ఎంతో బిజీగా ఉండే కేటీఆర్‌గారు మాకు టైమ్ ఇచ్చారు. ఇందులోని కీలకమైన గీతాన్ని ఆయన చేతులమీదుగా విడుదల చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా కేటీఆర్‌గారికి థాంక్స్ చెబుతున్నా. సమస్యలకు భయపడకుండా ఎదిరించి నిలవాలనే స్ఫూర్తిని రగిలించేలా ఈ పాట రూపొందించాం' అని దర్శకుడు చెప్పారు. నందకిశోర్, సంతోశ్ యాదవ్, దేవరాజ్ పాలమూరు, పద్మావతి, శివకల్యాణ్, మల్లేశ్ బలాస్త్, సీతామహాలక్ష్మి, పెద్దింటి అశోక్ కుమార్, సుజాత తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి మాటలు: పెద్దింటి అశోక్‌కుమార్, సంగీతం: అరుణ్ చిలువేరు, సరేష్ బొబ్బిలి, కెమెరా: ప్రవీణ్ వనమాలి, శేఖర్ పోచంపల్లి, నిర్మాణం: స్టార్ లైట్ స్టూడియోస్ ప్రై.లిమిటెడ్.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com